ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No. 74003

File Copy
Director of Information and Public Relations, Hyd

Regd: A-394

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు 28-00	రు. 23-00
అర సంవత్సరానికి	రు 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు 8-00	రు 6-25
నెలకు	రు 2-85	రు 2-25

ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్లాసిఫైడ్ 99 అం॥ వరకు		
కంటాక్టు	కాలం అం, 1కి	4-00
(100 అం, 12 నెలలు	,,	3-00
కంపెనీలు, టెండర్లు, కోర్టు నోటీసులు	,,	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4-00

సంపుటి: 1 సంచిక: 315 :: సికింద్రాబాద్, 19-8-1961 శనివారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

సైనిక సన్నాహాలు తీవ్రం చేయటానికి పశ్చిమ జర్మనీ నిర్ణయం

పార్లమెంటు సమావేశంలో అడినోవర్ ప్రకటన

అమెరికా హామీలను పునరుద్ఘాటించటానికి లిండన్ జాన్సన్ బెర్లిన్ వెళుతున్నట్లు వార్త

బాన్ ఆగస్టు 18

నాటోలో అంతర్భాగంగా పశ్చిమ జర్మనీ తన సైనిక సన్నాహాలను వృద్ధి పరచగలదని డాక్టర్ కోన్రాడ్ అడినోవర్ నేడు ప్రకటించారు.

పార్లమెంటు దిగువసభ అత్యవసర సమావేశంలో ప్రసంగిస్తున్న అడినోవర్ ఈ సన్నాహాల వివరాలేమీ తెల్పలేదు కాని బెర్లిన్ భవిష్యత్తు ప్రమాదంలో వున్నదని ఈ ప్రమాదాన్ని ఎదుర్కోటానికి పశ్చిమ దేశాలతో సహా పశ్చిమ జర్మనీకూడా తగు చర్యలు గైకొనవలసి ఉంటుందని అన్నారు

పశ్చిమ బెర్లిన్ మేయర్ హెర్ విల్లీ బ్రాంట్ తూర్పు బెర్లిన్‌లో మానవహక్కులు ఉల్లంఘన జరుగుతున్నది గనుక బ్రాండ్, అంతర్జాతీయ సంస్థలు జోక్యం చేసుకోవాలనికోరే సమయం ఆసన్నమైనదని అన్నారు. పశ్చిమ రాజ్యాలు ఇందుకు ప్రతిగా సమర్థవంతమైన సైనికేతర చర్యలు గైకొనాలని అయన కోరారు బెర్లిన్‌లో తూర్పు జర్మనీ అధికారులు నేడు ఉభయ ప్రాంతాల మధ్య గోడ కట్టారు.

పశ్చిమ జర్మనీలో అమెరికా రాయబారి వాల్టర్ సి. డౌలింగ్ 9 రోజుల పర్యటనపై నేడు బెర్లిన్‌కు వచ్చారు

వాషింగ్టన్‌లో అధికార వర్గాల ద్వారా తెలిసిన ఒక వార్త ప్రకారం అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ పశ్చిమ బెర్లిన్ రక్షణ విషయంలో అమెరికా హామీని పునరుద్ఘాటించవలసికిగాను ఉపాధ్యక్షుడు లిండన్ జాన్సన్‌ను బాన్ పశ్చిమ బెర్లిన్‌కు పంపుతున్నట్టు తెలుస్తున్నది.

తూర్పు జర్మనీ నడిపించే రైల్వేల కంట్రోలు గురించి మిత్ర దేశాల అధికారులు, పశ్చిమ బెర్లిన్ ప్రభుత్వ ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారు.

కమిటీ హాలులో ఎయిర్ కండిషన్ సౌర్యం

హైదరాబాదు ఆగస్టు 18

హైదరాబాదు తాత్కాలిక సచివాలయ భవనంలోని కమిటీ హాలును, ఎయిర్ కండిషన్ చేయడానికి హాలులో శబ్దగ్రాహక యంత్రాలు అమర్చటానికి ప్రభుత్వ రు. 45520 లను మంజూరు చేసింది.

ఉత్తర రొడీషియాలో అల్లర్లు

పరిభుత్వ రక్షణ దళాలతో పోరాడిన ఒదరి మృతి

లుసాకా ఆగస్టు 18

గత నెలరోజులుగా ఉత్తర రొడీషియా ఉత్తర రాష్ట్రంలో చెలరేగిన అలర్లల్లో సైనికదళాల కాల్పుల ఫలితంగా మొత్తం 11 మంది మరణించినట్లు తెలుస్తోంది.

నేడు రక్షణ దళాలకూ ఆఫ్రికనులకూ జరిగిన సంఘర్షణలో ఇద్దరు ఆఫ్రికన్లు మరణించారు

ఈ అల్లర్లలో పాల్గొనేవారు మొత్తం మూడు నాలుగు వందల మంది మాత్రమేనని అయితే వారు తమ్ము బలపరచవలసిందిగా యితరులను పోత్సహించటం, సమయానుకూలంగా భయపెట్టటం జరుగుతున్నదని ప్రభుత్వం తెలియజేస్తున్నది

పోలీసుల కథనం ప్రకారం ఆఫ్రికనులు రక్షణ దళాలపై బల్లేలను విసరటం, తుపాకుల పేల్చటం ప్రారంభించటంతో పోరాటం మొదలయిందని తెలుస్తోంది.

భారతదేశానికి జపాన్ రుణసహాయం

రెండేళ్లలో 8 కోట్ల డాలర్లు ఇవ్వటానికి ఒప్పందం

టోక్యో, ఆగస్టు 18

తృతీయ పంచవర్ష ప్రణాళిక తొలి రెండేళ్లలో భారత దేశానికి 8 కోట్ల డాలర్లతో సమానమైన యెన్ నాణాల రుణాన్ని ఇవ్వటానికిగాను భారత జపాన్ ప్రభుత్వాల మధ్య నేడు ఒక ఒప్పందంపై సంతకాలు జరిగినవి

వాషింగ్టన్‌లో గత మే నెలలో జరిగిన భారత సహాయక సంఘసమావేశంలో జపాన్ ఈ రుణం ఇవ్వటానికి అంగీకరించినది

ఉభయ దేశాలమధ్య గత 3 వ తేదీ నుంచి సంప్రదింపులు జరిగి ఇప్పుడు ఈ ఒప్పందం కుదిరినది.

తొలిసంవత్సరంలో జపాన్ 5 కోటి డాలరు సరఫరా చేసినది. తక్కిన మొత్తం రెండవ సంవత్సరంలో సరఫరా చేస్తుంది. ఈ రుణాన్ని 15 సంవత్సరాలలో తీర్చాలి దీనిపై యేడాదికి 6 శాతం వడ్డీ విధిస్తారు.

రాష్ట్రపతి పదవీ కాలానికి పరిమితి

సాంప్రదాయాన్ని ఏర్పరచుకోవాలని ప్రధాని అభిప్రాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 18

రెండుపర్యాయాలకు మించి ఏవ్యక్తి రాష్ట్రపతి పదవిలో ఉండరాదని "దృఢమైన, వాంఛనీయమైన సాంప్రదాయాన్ని" నెలకొల్పటానికి ప్రధానినెహ్రూ నేడు అనుకూలతను వ్యక్తపరిచారు.

రాష్ట్రపతి పదవీకాలాన్ని రెండు పర్యాయాలకు పరిమితంచేసూ రాజ్యాంగాన్ని సవరించటానికి ఉద్దేశించిన శ్రీ భూపేష్ గుప్త బిల్లుపై రాజ్యసభలో చర్చసుధ్యలో జోక్యం చేసుకొని మాట్లాడుతున్న ప్రధాని మాత్రప్రాయంగా కాబు బిల్లు ఉద్దేశ్యంతో ఏకీభవిస్తూనే రాజ్యాంగసవరణ లేదా, రాజ్యాంగబద్ధమైన ఇతర ఏర్పాటును వ్యతిరేకించారు.

ప్రధానిప్రసంగం విన్నతర్వాత శ్రీ గుప్త తమబిల్లును ఉపసంహరించుకొన్నారు.

అంతకుముందు ప్రధాని నెహ్రూ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను ఘనంగా ప్రసంసించి మన అభిమాన పాత్రుడైన రాష్ట్రపతి అస్వస్థతకు గురి అయిఉన్న ఈ తరుణంలో ఈ సమస్యను లేవనెత్తటం దురదృష్టకరమైన విషయమని అన్నారు. గత పదేళ్ళపై బిలుకు శాలంలో స్వాతంత్రసమరంలో ప్రముఖ పాత్ర నిర్వహించిన వ్యక్తి, ప్రజలందరిచేత గౌరవింపబడే, అభిమానింపబడే వ్యక్తి మనకు రాష్ట్రపతిగా ఉండటం మన అదృష్టమని ప్రధాని అన్నప్పుడు సభలో కరతాళ ధ్వనులు మారుమ్రోగాయి

రాజ్యాంగంలోని 57 వ అర్టికల్ సవరించాలన్న శ్రీ గుప్తా ప్రతిపాదనగురించి ప్రస్తావిస్తూ ప్రధాని ఆ ప్రతిపాదన అవసరంకాని, వాంఛనీయం కాని కాదని అన్నారు. అయితే అందులోని ప్రతిపాదక మాత్రంతో మాత్రము ఏకీభవిస్తున్నామని అన్నారు

తమ బిల్లును ఉపసంహరించుకోటానికి సభ అనుమతి కోరుతున్న సమయంలో శ్రీ భూపేష్ గుప్తకూడా డాక్టర్ రాజేంద్రప్రసాదును ప్రశంసించారు. ప్రధానమంత్రి అధికారంలో ఉన్నంతకాలం-అయన చాలా కాలంపాటు అధికారంలో ఉంటారు. అటువంటి సాంప్రదాయం నెలకొల్పటంసాధ్యంకాగలదో అని గుప్త అన్నారు.

పడవ మునకలో 17 మంది మరణం

ఆగ్రా, ఆగస్టు 18

మధురవద్ద జరిగిన పడవ ప్రమాదంలో స్కూలు పిల్లలతో సహా మొత్తం 17 మంది యమునానదిలో మునిగిపోయారని తెలియవస్తున్నది. వీరిలో చాలా మంది మధ్యప్రదేశ్‌కు చెందిన యాత్రికులేనట.

వరద పారుతున్న యమునానదిని 51 మంది యాత్రికులతో దాటుతున్న చిన్న పడవ, ఒక ప్రాంత వంతెనకు తగలడంతో ఈ ప్రమాదం సంభవించినట్లు వార్త. 26 మందిని మాత్రమే ఎక్కించుకోవలసిన ఈ పడవలో యింతమంది జనం నిండటం గూడా ఈప్రమాదానికి పరోక్ష దోహద కారణంగా చెప్పబడుతున్నది.

గోకుల్‌నుండి వచ్చిన రెండు పడవలు దాదాపు 24 మందిని కాపాడగల్గాయి

పడవ నడిపేవాణ్ని అరెస్టు చేయటం జరిగింది.

బిజెర్టాలో నేడు ప్రదర్శనలు

ట్యూనిషియా అధ్యక్షుని పకటన

పారిస్ ఆగస్టు 18

బిజెర్టాలో రేపటి నుండి ప్రదర్శనలు ప్రారంభమవుతాయనీ నిరాయుధులై, శాంతియుతంగా పాల్గొనే ప్రదర్శకులపై ఫ్రెంచివారు కాల్పులు జరిపేటట్లయితే ట్యూనీషియా సైనిక దళాలు తిరిగి కాల్పులు జరపగలవనీ అధ్యక్షులు శ్రీ బోర్గిబా నేడు ప్రకటించారు.

అనిధంకా ఉత్తర్వులు జారీచేయటం గూడా జరిగిందని ట్యూనిషియాలోని పలునగరాల్లో జరగనున్న ప్రదర్శనలు ప్రారంభోత్సవం జేస్తున్న సందర్భ ప్రసంగలో వ్యక్తీకరించారు. ఈ ప్రదర్శనలు 2,3 రోజులు మాత్రమే జరుగుతాయి

ఒక ప్రదర్శనకు తామే నాయకత్వం వహించుచున్నామని శ్రీ బోర్గిబా పేర్కొనారు.

ఈ ప్రదర్శనల కారణంగా బిజెర్టాలోని ఫ్రెంచి స్థావరం వారు తీసులపడుతున్నట్లు కన్పిస్తున్నదనీ, నీటి ఎలా పట్నా బిజెర్టా ట్యూనిషియాకు చెందిన నగరం కాబట్టి పర్యటకులు గూడా తమ ప్రదర్శనల్లో పాల్గొనటం సంభవమనీ, వీరన్నారు. "మేము శాంతియుత విధానాలకే మొగ్గు చూపుతున్నప్పటికీ కొన్ని సమయాల్లో సందర్భాల్లో మా విధానాలు విఫలమవుతున్నాయి. మేము పోరాటం సాగించామా రక్త పాతం తప్పదు" అన్నారు శ్రీ బోర్గిబా.

రాష్ట్రంలో పలుచోట్ల కుంభవృష్టి సూచనలు

మద్రాసు, ఆగస్టు 18

తెలంగాణాలోని కొన్నిజిల్లాల్లోనూ శ్రీ కాకుళం విశాఖపట్టణం తూర్పు పశ్చిమ గోదావరి కృష్ణా జిల్లాల్లోని సముద్ర తీర ప్రాంతాల్లోనూ కుంభవృష్టి సూచనలున్నట్లు తెలుస్తోంది ఈ సూచనలు 24 గంటల కాలపరిమితిలోని వేనని మద్రాసు వాతావరణ పరిశీలన కేంద్రం నుండి తెలియవస్తున్నది.

ప్రధాని లేఖపై అకాలీ దళ్ సుదీర్ఘచర్చ

మెండిపట్టుదల కూడదని అధిక సంఖ్యాకుల అభిప్రాయం

అమృతసరం, ఆగస్టు 18

మాస్టర్ తారాసింగ్‌కు శ్రీ నెహ్రూ వ్రాసిన లేఖలో పంజాబి సుబా ఏర్పాటుకు సంబంధించినంతవరకూ కొత్త ప్రతిపాదన లేమీలేకపోయినప్పటికీ పంజాబీసుబా ఏర్పాటును గురించి మొండిపట్టు పటకూడదని అకాలిదళం కార్యవర్గ సభ్యులలో బహుళ సంఖ్యాకులు భావిస్తున్నారని అకాలిదళం వివరణకర్త ఒకరు వెల్లడించారు.

ప్రధాని శ్రీ నెహ్రూకు పంపించనున్న లేఖను గురించి చర్చలు జరుపడానికి అకాలిదళం కార్యవర సభ్యులు నేటి ఉదయం ఇక్కడ సమావేశమయ్యారు. లేఖ ముసాయిదాకు తుది రూపు నిచ్చేందుకుగాను నేటి సాయంత్రం కార్యవర్గం మరోసారి సమావేశం కానున్నది

సంప్రదింపులద్వారా సమస్యపరిష్కారానికి సుముఖంగా వుండాలని కార్యవర సభ్యులు భావిస్తున్నారని అకాలిదళం వివరణ కర్త ఒకరు తెలియజేశారు

పంజాబి సుబా సమస్యను పరిష్కరించడానికి ఢిల్లీలో కృషి చేస్తున్న ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా వ్రాసిన లేఖను గురించి కూడా కార్యవర్గం కొంతకాలంపాటు చర్చలు జరిపింది.

పిక్కులపట్టు విచక్షణను కనుబర్చారన్న ఆరోపణలను గురించి దర్యాప్తు జరుపడానికి ఒకఖాసాఅల్పసంఖ్యాక వర్గాల సంఘాన్ని నియమించాలన్న ప్రతిపాదనపై కూడా కార్యవర్గం చర్చలు జరిపింది.

పంజాబి సుబా ఉద్యమానికి సంబంధించిన వార్తలను, వివరాలను పంజాబి పత్రికలలో ప్రచురించరాదని ఆగస్టు 4 న పంజాబ్ ప్రభుత్వం విధించిన నిషేధాన్నినేడు ఉపసంహరించుకున్నారు

జర్మనీ ఏకీకరణకు యుద్ధం ఏకైక మార్గం లేదు

రెండు దేశాల ప్రతిపత్తిని అంగీకరించటమే ఉత్తమమని ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 18

జర్మనీ ఏకీకరణ యుద్ధంవల్ల మాత్రమే సాధ్యమయ్యే టట్లుగా కన్పిస్తున్నదని. కాబట్టి వర్తమాన పరిస్థితుల దృష్ట్యా తూర్పు, పశ్చిమ జర్మనీలు విడివిడిగా ప్రత్యేక ప్రతిపత్తితో వుండటమే జర్మనీ సమస్యా పరిష్కారానికి ఉత్తమమైన మార్గమని భారత ప్రధాని శ్రీ నెహ్రూ నేడు పార్లమెంట్ అనధికార సంప్రతింపుల సంఘ సమావేశంలో అన్నారు.

ఈ సంఘం నేడు బెరిన్, జర్మనీల సమస్య బెల్‌గ్రేడ్‌లోని తటస్థ రాజ్యాల శిఖరాగ్ర సమావేశం, భారత పాకిస్తాన్ సంబంధాలు, గోవా సమస్య, శ్రీ అయూబ్‌ఖాన్ అమెరికా సందర్శన మొదలగు విషయాల పై చర్చలు కొనసాగించింది.

శ్రీ అయూబ్‌ఖాన్ అమెరికా సందర్శన కారణంగా అనవసర ఆందోళన పని లేదనీ, అమెరికా ప్రభుత్వం, అధికారులు లాంఛనంగా వెల్లడించిన విషయాలకు అంతగా ప్రాధాన్యమాయ సవసరం లేదనీ భారత ప్రధాని ఈ సంఘానికి వివరించారు.

నగరానికి హారోవిజ్ రాక

హైదరాబాద్, ఆగస్టు 18

ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయంలో కార్మికవ్యవహారాల అధికారి హారోవిజ్ నగరానికి వచ్చిన సందర్భంలో ఆంధ్రప్రదేశ్ మజ్దూరు సంఘం అయనగౌరవార్థం ఒక విందు ఏర్పాటుచేసినది. హింద్ మజూర్ సభ అధ్యక్షుడు శ్రీ బి. ఎస్ మహదేవ్‌సింగ్ అయనకు స్వాగతం చెప్పారు.

తటస్థ జర్మనీ స్థాపనకు నిర్దిష్ట ప్రతిపాదనలు

తేలలేదని శ్రీ నెహ్రూతో చర్చల అనంతరం హాగర్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 18

ఉభయ జర్మనీలతో శాంతి సంధి బెర్లిన్ సమస్య పరిష్కారాలపై తమ ప్రభుత్వ దృక్పథాన్ని, విధానాన్ని భారత ప్రధాని శ్రీ నెహ్రూకు వివరించామని తూర్పు జర్మనీ ప్రత్యేక రాయబారి డాక్టర్ కర్‌హాగర్ నేటి పాయత్రం శ్రీ నెహ్రూతో సమావేశానంతరం ఎత్రికా ప్రతినిధులకు వెల్లడించారు.

తూర్పు జర్మనీ విదేశాంగ శాఖా ఉపమంత్రి డాక్టర్ పాల్ వాండల్ వెంట వుండగా వారు శ్రీ నెహ్రూతో ఒక గంటసేపు గడిపారు.

ఇండోనేషియా అధ్యక్షులు డాక్టర్ సుకర్నోతో జర్మనీ సమస్యపై చర్చించేందుకు డాక్టర్ హాగర్ రేపు రంగూన్ మీదుగా జకార్తా వెళ్ళుతారు

శ్రీ నెహ్రూ తాము నివేదించిన దంతా విన్నారని, తటస్థ జర్మనీ నెలకొల్పేందుకూ, శాంతి సంధి జరపేందుకూ మూజువాణీ ప్రతిపాదనలు తప్పగటిగా ఒక అభిప్రాయాన్ని వారు సూచించలేదనీ వారుతెల్పారు.

అధిష్ఠాన వర్గానికి రావ్ బిరేంద్రసింగ్ ఆక్షేపణ

బర్తరఫ్ అయిన పంజాబ్ మంత్రి

న్యూఢిల్లీ, ఆగస్టు 18

పంజాబ్ ముఖ్యమంత్రిచే మంత్రిమండలి నుండి నేడు బర్తరఫ్ చేయబడిన శ్రీ రావ్ బీరేంద్రసింగ్ నేడు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీని కలుసుకుని తమ్ము తొలగించినందుకు పార్టీ హైకమాండుకు అభియోగం చేసే విషయంపై మాట్లాడారు.

హైకమాండుకు సమర్పించటానికై విరోధి వేదిక తయారిస్తున్నారు గూడా.

బరణాలు పొందుతున్నవారు ఎన్నికలలో పాల్గొనకుండాచర్య

లోక్‌సభలో అనధికార బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఆగస్టు 18

ప్రభుత్వంనుండి భరణాలనుపొందుతున్న మాజీమహారాజులు, యువరాజులు పార్లమెంటు, అసెంబ్లీ స్థానాలకు పోటీ చేయకుండా నిషేధించేబిల్లును ఒరిస్సాకు చెందిన కాంగ్రెస్ సభ్యుడు శ్రీ సురేంద్రమహంతి నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టారు.

ప్రజా ప్రాతినిధ్య చటానికి సవరణగా ప్రతిపాదించటం జరగనున్న ఈ బిల్లు ఒకభాగంలో యిలావున్నది

భారత రాజ్యాంగంలోని అధ్యాయం 5 లో నిర్వచించిన ప్రకారం పాలకులు గూడా ప్రజలలో ఒకరుగా గుర్తింపబడినప్పటికీ, ప్రభుత్వ భరణాల పొందుతున్న కారణంగా పార్లమెంటు అసెంబ్లీల స్థానాలను ఆక్రమించటానికి అనర్హులవుతారు

మన రాజ్యాంగ అశయాలనూ, స్వామ్య వాద పథంలో మన సామాజిక జీవనం రూపొందించాలనే సిద్ధాంతాలకూ ఈ బిల్లు అనుగుణంగా వున్నట్లు తెలుస్తోంది.

ఎన్నికల సంబంధమైన అనర్హతల తొలగింపు బిల్లు

ఎన్నికల్లో పోటీచేసేందుకూ, ఓటు చేసేందుకు వుండే అనర్హతలు తొలగింపుకై శ్రీ ఖుష్వంత్‌రాయ్ అనే ప్రజాసోషలిస్టునాయకుడుమరోబిల్లును ప్రతిపాదించాడు.

1961 డిసెంబరు నెలాఖరుకు ముందుకాలంలో అవినీతి తదితర కారణాలవల్ల ఎన్నికల్లో ఓటు చేయటంగాని, పార్లమెంటు, అసెంబ్లీ సభ్యత్వాలకు గాని అపాదించబడిన అనర్హతలన్నీ తొలగించడం ఈ బిల్లు ముఖ్యోద్దేశ్యం.

అగస్టు 23 నాడు మేయర్ ఎన్నిక

హైదరాబాద్ ఆగస్టు 18

హైదరాబాద్ మేయర్ ఎన్నికలు మొదట్లో నిరయించినట్లు ఆగస్టు 28వ తేదీనాడు కాక ఇక్క ఇప్పుడు ఐదు రోజులు ముందుగానే జరుగుతాయి

స్థాయీ సంఘం గికొన్న నిర్ణయం ఫలితంగా ఈ మార్పు వచ్చినది.

స్థాయీసంఘానికి చెందిన నలుగురు సభ్యుల కమిషన్‌ను పురస్కరించుకొని మేయర్ శ్రీ దుసాజ్ ఆగస్టు 23 వ తేదీ మధ్యాహ్నం 4 గంటలకు నగరపాలక సంఘ సర్వ సభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు

ఆక్రాయ్ విధింపుపట్ల వర్తకుల వ్యతిరేకత

హైదరాబాద్, ఆగస్టు 18

ఆంధ్రప్రదేశ్ వాణిజ్యపరిశ్రమల మండలి అధ్వర్యంలో ఈరోజు సాయంకాలం ఇక్కడ జరిగిన వ్యాపారుల, తదితరుల సమావేశం అక్రాయ్ సమూనా జారీపై నగరపాలన నగరపాలక సంఘం వ్యక్తి చెప్పాలని కోరుతూ ఒక తీర్మానం చేసినది.

సమావేశానికి మండలి ఉపాధ్యక్షుడు శ్రీ జాలూరి వీరేశలింగంగుప్త అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఇటీవల విడాదవబడిన పురపాలకవ్యవహారాల మంత్రి శ్రీ ఎం నరసింగరావు చేసిన ప్రకటనపట్ల హర్షాన్ని వ్యక్తపరిచినది.

మెదక్ జిల్లాలోపిసిసి పరిశీలకుల పర్యటన

హైదరాబాద్ ఆగస్టు 18

మెదక్ ఎన్నికల సంఘం పరిశీలకులు ఆగస్టు 22 నుండి 26 వరకు మెదక్ జిలాలో పర్యటిస్తారు. వారి కార్యక్రమం ఇలాఉన్నది. ఆగస్టు 22జహీరాబాద్ నరాకనపేట, ఆగస్టు 23 ఉదయం మెదకు, సాయంకాలం రామాయంపేట, ఆగస్టు 24 ఉదయం సిద్దిపేట. సాయంకాలం గజ్వేల్, ఆగస్టు 25 ఉదయం జహీరాబాద్, సాయంకాలం సంగారెడ్డి ఆగస్టు 26 నర్సాపూర్.

ఆహార ధాన్యాలకు ధరల నిర్ణయం

అనధికార బిల్లుపై లోక్‌సభ అసంపూర్ణచర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 18

ఆహార ధాన్యాలకు ధరలను నిర్ణయించ జేయటానికి ఉద్దేశించిన ప్రైవేట్ సభ్యుని బిల్లుపై లోక్‌సభ నేడు అసంపూర్ణ చర్చ జరిపినది.

బిల్లును ప్రతిపాదిస్తూ కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఝూలన్‌సింగ్ భూసంస్కరణలను అమలు పరచటం ప్రభుత్వ వ్యాపారాన్ని ప్రవేశపెట్టడంతో ఆహార ధాన్యాలకు ధరలను నిరయించవలసిన అవసరం ఏర్పడినదని అన్నారు. దీనివల్ల అధికోత్పత్తికి కూడా ప్రోత్సాహం లభించగలదని అయన అన్నారు. గిట్టుబాటుధర లేనికారణంగా రైతుకు ఎటువంటి ప్రోత్సాహం ఉండటం లేదని, అంతా అయనను దోచుకుంటున్నారని అయన అన్నారు.

మరో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ విశ్వనాథ్‌రాయ్ మాట్లాడుతూ బటలకు ధరలు నిర్ణయించిన ప్రభుత్వం ఆహార ధాన్యాలకు ధరలు నిర్ణయించక పోవటం చిత్రంగా ఉన్నదన్నారు. మరికొందరు సభ్యులు మాట్లాడిన అనంతరం సభ వాయిదా పడినది.

ఆంధ్రక్రికెట్ సంఘంపై నిషేధం

రాంజీ ట్రాఫీపోటీలలో పాల్గొనని వ్వరాదని కంట్రోలుబోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ: ఆగస్టు 18

1961-62 లో జరిగే రాంజీ ట్రాఫీ క్రికెట్ చాంపియన్‌షిప్ పోటీలలో ఆంధ్ర క్రికెట్‌సంఘాన్ని పాల్గొనని వ్వరాదని భారత క్రికెట్ కంట్రోలు బోర్డు గతవారం సమావేశమైనప్పుడు నిర్ణయించినది.

ఈ సంఘం ఆగస్టు 14వ తేదీ వరకు ఫీజు చెల్లించనందున ఈచర్య గైకొనబడినట్టు తెలుస్తున్నది ప్రతియేడు విజయనగరం మహారాజ్ కుమార్ ఫీజు చెల్లిస్తూ ఉండేవారు. ఈయేడు అయన జోక్యం చేసుకోదలచుకో లేదట. ఈ సంఘంలో ప్రత్యర్థి వర్గాలు కొట్లుకక్కిన కారణంగా మహారాజ్‌కుమార్ సంఘ అధ్యక్షపదవికి రాజీనామాఇచ్చారు

మూసీలోదూకి అజ్ఞాత వ్యక్తి ఆత్మహత్యా ప్రయత్నం

హైదరాబాద్, ఆగస్టు 18

ఈరోజు సాయంకాలం సయాపూల్ పైనుంచి వెడుతున్న జనానికి దిగ్భ్రాంతి కలిగించిన సంఘటన ఒకటి జరిగినది.

హఠాత్తుగా ఒకవ్యక్తి వంతెనపై నుంచి మూసీనదిలో దూకాడు. వర్షాలం కారణంగా బాగా నీరుప్రవహిస్తున్నందున అంతా చూస్తుండగానే కొద్దిక్షణాల్లో అయన ప్రవాహంలో పడి కొట్టుకొనిపోయి అదృశ్యమైపోయాడు. అయనగతి ఏమైనది తెలియదు.

వచ్చే ఎన్నికలకు ఐ. ఎన్. టి. యు. సి. అభ్యర్థులు

పి. సి. సి. అధ్యక్షునికి జాబితా సమర్పణ

హైదరాబాద్, ఆగస్టు 18

వచ్చే సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులుగా పోటీ చేయటానికి ఐ. ఎన్. టి. యు. సి. సభ్యుల జాబితానొకదానిని ఐ ఎన్ టి యు సి. అధ్యక్షుడు శ్రీ జి వెంకటస్వామి నేడు ఎ. ఐ. సి. సి. అధ్యక్షుడు శ్రీ వల్లం రాజుకు అమోదంకోసం సమర్పించారు ఈజాబితాలో డాక్టర్ జి. ఎస్. మేల్కోటే, శ్రీ వెంకటస్వామి, శ్రీ ఎం ఎ రషీద్ శ్రీ టి. అంజయ్య, డాక్టర్ ఎ. ఆర్. వి రాస్వామి, శ్రీ ఎం. ఎస్. రాజలింగం, శ్రీ కె. సుదర్శనం శ్రీ కె రాజమల్లు, శ్రీమతి ఖదీజాబాను లంబుండ్‌కారి.

జంటనగరాలలో రెంటు కంట్రోలర్లు

హైదరాబాద్, ఆగస్టు 18

ఆంధ్రప్రదేశ్ భవనాల, అద్దె, కౌలు, తొలగింపు చట్టంక్రింద, హైదరాబాదు, సికింద్రాబాదు నగరాల రెంటుకంట్రోలర్లుగా శ్రీయుతులు శ్రీ టి వి గురవారెడి, మహమ్మదు మునీరుద్దీన్‌ల స్థానే శ్రీయుతులు పయ్యదు మూసా వదాశివశంకర్ తహసీల్దార్లు గార్గలను ప్రభుత్వం నియమించింది.

పంచాంగం

శనివారం
19 ఆగస్టు, 1961

శ్రీ ప్లవ సంవత్సర శ్రావణ శుద్ధ అమావాస్య తెల్లవారు జామున 4-8 వరకు విశాఖ సాయంత్రం 5-9 వరకు వర్జ్యం రాత్రి 9-8 మొదలు 10-44 వరకు.

వ్యాపారస్తులకు :- వెండి బంగారాలు తేజి, ప్రత్తి నూలు మందిగానె దినుసులు తేజి, మిర్చి కొబ్బరి, కి, పసుపు బెల్లం నిలకడ. ధాన్యాలు అపరాలు ధరలు పెరుగును.

రైతులకు :- ఏ పనులకు మంచిదిగాదు. పశువులకు ప్రమాదాలు అనారోగ్యాలు రాకుండా జాగ్రత్త పడాలి.

మంచి చెడలు :- ప్రయాణాలకు, నూతన ప్రారంభములకు, క్షౌరవ్యాపారాలకు, పెద్దల దర్శనమును, గవర్నమెంటు పనులకు కాంట్రాక్టరకు, బంధువులతో వ్యవహరించుటకు మంచిది కాదు.

అదృష్ట సంఖ్యలు :- 6-1-8.

ఆంధ్ర భూమి

శనివారం 19 ఆగస్టు, 1961

అభివృద్ధి పరిశీలక సంఘాలు

పెట్టుబడికి తగ్గ రాబడి, అంచనాల మేరకు అభివృద్ధి, కృషికి తగ ఫలితం కన్పించనందువల్ల ప్రణాళికలు ప్రజలను అంతగా ఉత్సాహపరచడం లేదు.

ఈ పరిస్థితికి ఒకరు బాధ్యులని గాని, ఒకరు కారని గాని చెప్పలేము. ప్రణాళికా సంఘం కూడా అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును, కార్యక్రమాల విజయాన్ని ఎప్పటి కప్పుడు పరిశీలించేందుకు ప్రవీణుల సంఘాలను నియమిస్తూ వున్నా లోపాలు సర్దుబాటు కావడం లేదు.

ప్రణాళికను రూపొందించడంలో ఎంత శ్రద్ధ అవసరమో, ప్రణాళిక కార్యక్రమాలు అంచనాల ప్రకారం అమలు జరిగేట్లు శ్రద్ధ వహించడం కూడా అంత అవసరమే. ప్రణాళికకు సంబంధించిన వివిధ అంశాలపై సాధించిన అభివృద్ధిని పరిశీలించేందుకు ఉన్నత స్థాయి లో అరు సంఘాలను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రణాళికా మంత్రి శ్రీ రంగారెడ్డి వెల్లడించారు. శాఖల వారీగా ఏర్పడే ఈసంఘాలు వివిధ అంశాలపై సాధించిన అభివృద్ధిని పరిశీలించడంతో బాటు అంచనాలమేరకు అభివృద్ధికన్పించని సందర్భాల్లో అందుకు కారణం ఏమిటో విచారించవలసి వుంటుంది.

రాష్ట్ర ప్రభుత్వం నియమించదలచిన ఈ ఉన్నత స్థాయి సంఘాలను అధికారులనుయం చేసినా, నిపుణులమయం చేసినా ప్రయోజనం వుండదు. శాసన సభల సభ్యులతో నియమించినా అంత లాభం వుండదు. పరిశీలనాశక్తి, విచక్షణా శక్తి గల అనధికారులతో మంత్రి అధ్యక్షుడుగా శాఖా కార్యదర్శి, కార్యదర్శిగా ఈ పరిశీలనా సంఘాలను నియమించడం ఎక్కువ ప్రయోజనకరం. తప్పులెన్నడమే పనిగా పెట్టుకున్నా, తప్పులను కప్పిపుచ్చడమే కర్తవ్యంగా భావించినా ఈ సంఘాల వల్ల ఉపయోగం వుండదు. ప్రాజెక్టులమదింపు సంఘాల పరిశీలనా పద్ధతులు కూడా అంత ప్రయోజనకరంగా ఉపయోగకరంగా లేవు. ద్వితీయ ప్రణాళిక క్రింద జరిగిన అభివృద్ధిని పరిశీలించడమే ఈ సంఘాల కర్తవ్యమైతే, ఉన్నత స్థాయిలో సంఘాలనిర్మాణం అనవసరం. ద్వితీయప్రణాళిక క్రింద సాధించియుండవలసిన అభివృద్ధిని గురించి, సాధించిన అభివృద్ధిని పరిశీలించడంతోపాటు తృతీయ ప్రణాళికలోని వివిధ కార్యక్రమాలు ఎలా అమలు జరుగుతూ వున్నవో నెల వారీగా పరిశీలన జరపడం అవసరం.

భారీ ప్రాజెక్టుల విషయంలో ఇట్టి పరిశీలన నెల కొకసారి కాకపోయినా అప్పుడప్పుడు జరుగుతూ వుంది అలాగే ముఖ్యమైన కార్యక్రమాల విషయంలోనూ తరుచు పరిశీలనలు జరుపుతూ వుండేందుకు ముగురు సభ్యులతో సంఘాలను నియమించవచ్చును. ఈ సంఘాల వల్ల ప్రభుత్వానికి అధిక ఖర్చు వుండదు కార్యక్రమాల నిర్వహణలో కాలహరణాన్ని దండుగ ఖర్చును నివారింప వచ్చును. శాఖల వారీగా ఎలాగు ఉన్నత స్థాయిలో పరిశీలక సంఘాలను నియమిస్తున్నప్పుడు కొన్ని ముఖ్య కార్యక్రమాల పరిశీలనకు కూడా ప్రయోగాత్మకంగా సంఘాలను నియమించి యుండవచ్చును.

పోర్చుగల్‌కు హెచ్చరిక

జునాఘడ్ సంస్థానం సమస్య పరిష్కారమైన విధంగానే, దాద్రా నగర్ హవేలీ సమస్యకూడా తృప్తికరంగా శాంతియుత పద్ధతిలో పరిష్కారమైంది. గోవా సమస్యకూడా ఇదే విధంగా శీఘ్రంగా పరిష్కారం కావచ్చుననే ఆశ ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ పర్యటనంవల్ల కలుగుచున్నది. దాద్రా, నగర్ హవేలీ భారత దేశ అంతర్భాగమైనవి అయినా వాటి వ్యక్తిత్వం, సంప్రదాయం, నాగరకత పూర్వం కంటె మెరుగ్గా వుంటవి. ఫ్రెంచి ప్రాంతాలు భారత భూభాగంలో చేరినా వాటి ప్రత్యేకతను ప్రభుత్వం నిలబెట్టింది. కేంద్ర ప్రభుత్వమే వీటిపై స్వయంగా అజ్మాయిషీ చేస్తున్నది. పోర్చుగీసు ప్రాంత ప్రజలకుకూడా ప్రధాన మంత్రి నెహ్రూ ఇదే హామీ ఇచ్చారు.

గోవా విమోచనకు భారత ప్రభుత్వం సైనిక చర్యలను తీసుకోదని ఇంతవరకూ ప్రధాన మంత్రి ప్రకటిస్తూ వచ్చారు. కాని ఈ వారం లోక్‌సభలో "గోవా విమోచనకు అవసరమైతే సైనిక చర్యలుకూడా తీసుకోగలం" అని స్పష్టంగా అసందిగ్ధంగా ప్రకటించారు. అది భారత ప్రభుత్వ నూతన విధాన ప్రకటనేగాని కొత్త కార్యక్రమ వివరణ గాదు. కమ్యూనిస్టు రాజ్యాల్లాగా భారతదేశం గోవా ఆక్రమణకు సైన్యాన్ని పంపడం సులభంగాయి. తైవాన్‌ను స్వాధీనం చేసుకునేందుకు, టిబెట్‌ను ఆక్రమించేందుకు భారత సరిహద్దుల స్థితికరణకు చైనా సైనిక చర్యలను ప్రారంభించినట్లు, భారత దేశం గోవా ఆక్రమణకు శ్రీ డాంగే ప్రభృతులు సూచించినట్లు సైనిక చర్యలను తీసుకొనజాలదు. గోవా ప్రజలు స్వాతంత్ర్య సంపాదనకు పోరాటం ప్రారంభించితే భారత ప్రభుత్వం సర్వ విధాలా తోడ్పడుతుంది.

పోర్చుగల్‌కు ప్రభుత్వం అంగోలాలో వలెగ గోవాలోనూ ప్రజల విప్లవాన్ని అణచివేయడానికి హింసా విధానాన్ని ప్రారంభించవచ్చును ఈ విధానం ఫలప్రదం కాదు గోవాప్రజలు తిరుగుబాటుచేసే ఈ పోర్చుగీసు వలసల్లో అవాంతర పరిస్థితులు ఏర్పడి శాంతికి భంగం కలిగితే భారత ప్రభుత్వం జోక్యం కల్గించుకొనక తప్పదు ఈ పరిణామాలు అత్యంత సంభవమని ప్రధాన మంత్రి ప్రసంగాల వల్ల స్పష్టం అవుతున్నది ఉత్తర అట్లాంటిక్ రక్షణవ్యవస్థ కూడా పోర్చుగల్‌ను రక్షించలేదు.

దాద్రా, నగర్ హవేలీలు భారత భూభాగంలో కలసిపోయిన పద్ధతి గోవా ప్రజలకు సూచనగా, పోర్చుగల్‌కు ఒక హెచ్చరికగా వుండగలదు. ప్రజలు కృతనిశ్చయులై కార్యక్రమాన్ని ప్రారంభిస్తే గమ్యస్థానాన్ని చేరడం ఎంత సులభమో ఈసంఘటన స్పష్టంచేసింది. గోవా విలీనంకూడా ఇలాగే త్వరలోనే సంభవం కావచ్చును.

మికోయన్‌కు మందలింపు

—:(o):—

లిబరల్ డెమోక్రాటిక్ పక్షంచే

టోక్యో, ఆగస్టు 18

జపాను అంతరంగిక వ్యవహారాలలో జోక్యంచేసుకొంటున్నందుకు నిన్న ప్రభుత్వ లిబరల్ డెమొక్రాటిక్ పక్షం రష్యా ఉపప్రధాని శ్రీ మికోయాన్‌ను తీవ్రంగా మందలించింది

లిబరల్ డెమొక్రాటిక్ పక్షం కార్యదర్శి సంతకం చేసిన యీ మందలింపు ప్రకటనను ప్రధాని ఇకెడా ఆమోదించారు. ఇకెడా ఈ పక్షానికి అధ్యక్షుడు.

జపానులో పర్యటిస్తూన్న సందర్భంలో ఐక విదేశ అతిథిని అధికారికంగా మందలించటం ఇదే మొదలు.

నిప్పన్ అమెరికన్ రక్షణ ఒడంబడికపై మికోయన్ విమర్శించాడు. దానివల్ల నిప్పన్-రష్యన్ వాణిజ్య ఒడంబడికకు భంగం వాటిల్లకలదని జపాను ప్రభుత్వం మందలించింది.

కర్నూలు జిల్లా యాదవ సంఘం

కార్యవర్గ ఎన్నికలు

హైదరాబాద్, ఆగస్టు 16

కర్నూలు టౌన్‌హాల్‌లో శ్రీ పోలం వీరయ్యయాదవ అధ్యక్షతన కార్యవర్గ సభ్యుల, ప్రత్యేక ఆహ్వానితుల కర్నూలు, అనంతపూరు' గుంటూరు, మెదకు, నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల యాదవులు, హైద్రాబాద్, సికింద్రాబాద్, యాదవ సమావేశం జరిగింది. శ్రీ కొమ్మనబోయిన అంకమ్మ యాదవ దైవ ప్రార్థనతో కార్యక్రమము ప్రారంభించి' సంఘముల ఆర్థిక, సామాజిక, విద్యాభివృద్ధి, పాలవృత్తి ఉన్నివృత్తి, వ్యవసాయము వగైరా అభివృద్ధి పై చర్చించి, ముందు కార్యక్రమము జరుపుటకు, కర్నూలు జిల్లా యాదవ సంఘం పెద్దకొల్పారు అధ్యక్షులు, శ్రీ జి. పరశింలు ఉపాధ్యక్షులు, శ్రీ బైపాపన్న కార్యదర్శి, శ్రీ డి. సి. నుబ్బప్ప కోశాధిపతి, శ్రీ వి జి. యల్లయ్య కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు బై. లక్ష్మణ అడ్వకెట్ జి. సుబ్బారాయుడు. తిమ్మప్ప, డి. నుబ్బన్న, యస్. రాందాస్, యం. వి నారాయణ బి. గిడ్డయ్య, జి. అనంతయ్య యాదవ ఎన్నికయ్యారు.

హైదరాబాద్, ఆగస్టు 18

ఖైరతాబాద్ మహిళా సంఘ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ సందర్భాన దిస్ట్రాటీ కలెక్టరు శ్రీ అబ్బాస్ హుస్సేన్ నక్వి జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ ఉత్సవంలో సంఘాధికారి శ్రీమతి మహరున్నిసా బేగం. కార్యనిర్వాహకురాలు కుమారి సబిహార్ జ్యాలు పాల్గొన్నారు. మహిళా సంఘపు శాఖ కార్యదర్శి శ్రీమతి అతయా సుల్తానీ అధ్యక్షత వహించారు.

భారతదేశంలో కార్మిక విద్య

(గత సంచిక తరువాయి)

కార్మికవరం శ్రేయోసాధన నిమిత్తం 1958 లో దేశవ్యాప్తంగా కార్మిక విద్యా పథకాలను ప్రవేశపెట్టారు ఈ విషయమై తీవ్ర కృషి చేసిన కేంద్ర కార్మికశాఖామంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అభినందనీయులు.

కార్మికశాఖ ఆధ్వర్యం క్రింద పనిచేసే నిమిత్తం ఒక ప్రవీణులసంఘాన్ని 1957 లో కేంద్ర ప్రభుత్వం నియమించింది. దేశంలో ప్రస్తుతం నెలకొనివున్న పరిస్థితుల దృష్ట్యా ఏ విధమైన కార్మికవిద్యను ప్రవేశపెట్టాలి అన్న అంశంపై దర్యాప్తుచేయడం ఈ ప్రవీణుల సంఘం బాధ్యత ఇందుకు పోర్చుగల్ సహాయం చేస్తున్నది. న్యూఢిల్లీలో 1957 జులైలో జరిగిన భారతీయ కార్మిక సమాఖ్య 15 వ వార్షిక సమావేశానికి ప్రవీణుల సంఘం తన ప్రతిపాదనలను సమావేశం అమోదించింది

కార్మిక విద్యాపథకాన్ని అమలు చేసే నిమిత్తం కార్మికుల ప్రతినిధులు, యజమానుల ప్రతినిధులు, విద్యాసంస్థల ప్రతినిధులు, ప్రభుత్వ ప్రతినిధులు సభ్యులుగావున్న ఒక కేంద్ర సంఘాన్ని 1958 లో ప్రభుత్వం నియమించింది.

కార్మిక విద్యా పథకంలో మూడు దశలున్నాయి:

శిక్షణ పద్ధతి

ఉన్నతస్థాయిలో శిక్షణ: ఉపాధ్యాయులకు, పరిపాలనా నిర్వహణ ఉద్యోగులకు ఉన్నత స్థాయిలో శిక్షణ ఇస్తారు. 6 నెలల శిక్షణ అనంతరం వీరిని ప్రాంతీయ కేంద్రాలలో నియమిస్తారు. ఆ కేంద్రాలలో వీరు శిక్షణ తరగతులను నిర్వహించ వలసివుంటుంది.

ప్రాంతీయ శిక్షణ: కార్మిక-ఉపాధ్యాయులకే ప్రాంతీయ శిక్ష తరగతులు ఉద్దేశించబడినవి ప్రత్యేకంగా ఎన్నుకొన్న కార్మికులకు, ట్రేడ్ యూనియన్‌ల కార్యకర్తలకు ఈ శిక్షణను మూడు నెలల పాటు ఇస్తారు.

కేంద్రంసాయిలో శిక్షణ: ఈపద్ధతి శిక్షణ అన్ని వర్గాల కార్మికులకు ఇస్తారు.

అభివృద్ధి

ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు

ఉపాధ్యాయుల శిక్షణ తరగతులను ప్రప్రథమంగా బొంబాయిలో 1958 మే-నవంబరు నెలలమధ్య నిర్వహించారు. 1959 నవంబర్ నుంచి 1960 ఏప్రిల్ వరకూ కలకత్తాలో రెండవ దఫా ఉపాధ్యాయుల శిక్షణ తరగతులను నిర్వహించారు

కార్మిక-ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు

కార్మికులుగా వుంటూ ఉపాధ్యాయుల బాధ్యతలను నిర్వర్తించేవారికి ఈ క్రింది నగరాలలో శిక్షణ తరగతులను నిర్వహించారు:

ఇండోర్ లో 1959 ఏప్రిల్; ఢిల్లీ-హైదరాబాద్‌లలో 1959 ఏప్రిల్; ధన్‌బాద్, కలకత్తాలలో 1959 మే; బొంబాయి, బెంగుళూర్‌లలో 1959 జులై; కాన్పూరు, బెంగుళూరులలో 1959 ఆగస్టు; అల్వాయి, బెంగుళూరులలో 1959 సెప్టెంబర్; నాగపూర్, బెంగుళూరులలో 1959 డిసెంబర్.

కార్మిక ఉపాధ్యాయుల శిక్షణ తరగతులను 20దఫాలు 1950మార్చి 31 కి నిర్వహించారు. 480 మంది శిక్షణ పొందారు.

ప్రాథమిక కేంద్రాలలో తరగతులు

ప్రాథమిక కేంద్రాల సాయిలో 1960 మార్చి 31 నాటికి 152 దఫాలు శిక్షణ తరగతులను నిర్వహించారు. 1800 మంది కార్మికులు శిక్షణపొందారు. మన దేశంలో కార్మిక విద్యాపథకాల అమలు మొత్తంమీద ప్రోత్సాహకరంగానే వుందని చెప్పవచ్చు.

కార్మిక విద్యాపథకాల తీరుతెన్నులు

కార్మిక విద్యాపథకం కార్యక్రమాలను దేశ వ్యాప్తంగా ప్రాంతీయ, ప్రాథమిక కేంద్రాలద్వారా కేంద్ర మండలి అమలుచేస్తుంది. ఈ కార్యక్రమాల అమలులో ట్రేడ్ యూనియన్‌లు, విద్యా సంస్థలు సహకారి స్థాయి రాష్ట్రాల స్థాయిలో ప్రాంతీయ మండలులను ఏర్పరుస్తారు. ఈప్రాంతీయ మండలులకు కేంద్రమండలి మార్గదర్శకత్వం వహిస్తుంది.

మొదటి దశలలో ఈ ప్రాంతీయ మండలులను ప్రముఖ పారిశ్రామిక ప్రాంతాలలోనే ఏర్పరచారు.

కార్మికవిద్య పాఠ్యక్రమం:

ప్రాంతీయ స్థాయిలో బోధించే కార్మిక విద్య పాఠ్యక్రమం ఇలా వుంటుంది: మొదటి అరోజు వార్తలను గురించి కార్మికులు బృందాలుగా విడిపోయి చర్చలు జరుపుతారు. సమస్యలు, చర్చాగోష్ఠులు విరివిగా జరుగుతాయి. వీటిలో నన్ని చలనచిత్రాలనుకూడా ప్రదర్శిస్తారు ఏకాంకికలు, నాటికలును తరచూ ప్రదర్శిస్తూ వుంటారు దరిదాపల్లో వున్న పారిశ్రామిక సంస్థలకు, ట్రేడ్ యూనియన్ కార్యాలయాలకు శిక్షణ పొందుతున్నవారు విలువయాత్రలు జరుపుతారు. శిక్షణా కాలం ముగియకముందు ఒకసారి మాత్రం రాష్ట్రం వెలుపల నున్న ప్రాంతాలను, పారిశ్రామిక సంస్థలను విజ్ఞానయాత్ర జరుపుతారు.

యూనిట్ (కేంద్రాల) స్థాయిలో నిరక్షర అంశాలను బోధించటమే కాక తరగతులు ప్రారంభమైన మొదట పదిహేను నిముషాల లోనూ అరోజు వార్తల సమీక్షను కూడా

ఎమ్. జి. రామచందర్

నిర్వహిస్తారు అనంతరం ఒక గంటా పదిహేను నిమిషాలపాటు ప్రసంగాలు జరుగుతాయి అనంతరం చర్చలు జరుగుతాయి. సదస్యులు, చర్చా గోష్ఠులను నిర్వహిస్తారు. వాటికాలను ప్రదర్శిస్తారు, విద్యావిత్తలనుంచి, కార్మికరంగంలో విస్తృతానుభవం వున్నవారి నుంచి సహాయ సహకారాలను పొందుతాడు.

ప్రాంతీయ, ప్రాథమిక కేంద్రాల స్థాయిలో అమలుచేసే కార్మిక విద్యా పథకం కార్యక్రమాలలో ఈ క్రింది అంశాలుంటాయి: ట్రేడ్ యూనియన్ ఉద్యమం వివరాలు, ట్రేడ్‌యూనియన్‌ల నిర్వహణ వాటి ప్రయోజనాలు ధులు, ట్రేడ్‌యూనియన్‌ల - యజమానుల సంబంధాలు

కార్మికుల అవగాహన శక్తిని పెంపొందించడానికి, నేతృత్వం వహించగలిగే శక్తి సామర్థ్యాలను వారిలో అభివృద్ధి చెందించడానికి ఈ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్న కాలంలో తీవ్ర కృషి జరుగుతుంది విశాలంపొంది తెలివితేటలు, సామర్థ్యం కల్గిన సత్పౌరుడుగా తయారయేందుకు కార్మికునికి అన్ని అవకాశాలను కల్పించడమే భారత దేశ కార్మిక విద్యాపథకం లక్ష్యం

కార్మికవిద్యాపథకం అమలు, ఆరికసహాయం

నిరక్షరాస్యులైనా, అక్షరాస్యులైనా ట్రేడ్‌యూనియన్ సభ్యులైనా కాకపోయినా పరిశ్రమలలోని కార్మికులందరూ కార్మికవిద్యాపథకం అనుపర్తిస్తుంది ట్రేడ్ యూనియన్ కార్యకర్తలు, సిబ్బందికూడా ఈ పథకం ద్వారా లభించే సౌకర్యాలను వినియోగించుకోవచ్చు నిరక్షరాస్యులైన వారు కూడా పాల్గొనేందుకు వీలు కల్పించే విధంగా కార్యక్రమాలను రూపొందించారు

కార్మికవిద్యా పథకం అమలుకు ప్రస్తుతం కేంద్రప్రభుత్వమే ఆర్థిక సహాయం అందజేస్తున్నది. కార్మిక విద్యాపథకంక్రింద ఏటా 5 వేల కార్మికులకు విద్యాబోధన జరుగుతుందని అంచనా వేశారు

(సశేషం)

మెసర్స్ యూసఫ్ సాహెబ్ కంపెనీపై పన్నులు

వసూలు నిలిపివేయాలని హైకోర్టుఉత్తర్వు

హైదరాబాదు, ఆగస్టు 18

విజయవాడలోని మెసర్స్ యూసఫ్ సాహెబ్ కంపెనీవారు దాఖలుచేసిన రిట్ అర్జీపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో నిన్న న్యాయమూర్తి శ్రీనివాసాచారి పరిశీలన జరిపి హెచ్చించిన పన్నులను ఆ సంస్థపై విధించిన పెనాల్టీని వసూలు చేయకూడదని నిర్దేశించే సే ఉత్తర్వు నిచ్చారు.

తమ సంస్థపై అధికంగా పన్నులను పెనాల్టీని విధించే అధికారం విజయవాడ అడిషనల్ కమరియల్ టాక్స్ ఆఫీసర్‌కు లేదని మెసర్స్ యూసఫ్ సాహెబ్ కంపెనీవారు వాదించారు

యూసఫ్ సాహెబ్ కంపెనీవారి వాదం వివరాలు: వాణిజ్యం పన్నుల అధికారి మా సంస్థకు ఒక రోజున వచ్చారు. రెండు రోజుల క్రితం ఇరిగిన అమ్మకాల వివరాలున్న రెండు పత్రాలనుచూపి వాటిని చిరా అవర్జాలలో ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. అకౌంట్లువ్రాసే గుమస్తా రెండురోజులనుంచీ రావటంలేదనీ అతనురాగానే ఆ అమ్మకాలను చిరా అవర్జాలలో నమోదు చేస్తాడనీ మాసంస్థ భాగస్వామి ఒకరు వాణిజ్యం పన్నుల అధికారికితెలియజేశారు. ఈ వివరణకు వాణిజ్యం పన్నులఅధికారి తృప్తిపడక అరెండు రోజులలోమా పరిసరాలకు 3,848ల అమ్మకాలు జరిగాయని సంవత్సరం ప్రారంభమయి అప్పటికి 82 రోజులైంది కనుక మొత్తంమీద రు. 3 15,591ల అమ్మకాల నమోదు జరుగలేదనీ ఈ మొత్తంపైన పన్ను వసూలుచేయమనీ వాణిజ్యం పన్నుల అధికారి ఆదేశించాడు. పన్నుకు ఒకటి న్నరరెట్లు ఎక్కువగా పెనాల్టీని కూడా చెల్లించాలని ఆదేశించారు.

అమ్మకాల వివరాలను అకౌంట్ పుస్తకాలలో మేము నమోదు చేయకుండా వుండలేదు వాణిజ్యం పన్నుల అధికారి మా కంపెనీని సందర్శించిన రోజున జరిగిన అమ్మకాల వివరాలను కూడా మేము చిరా అవర్జాలలో తరువాత నమోదు చేశాము

అమ్మకాలను గురించిన వివరాలను నమోదుచేయకుండా వుండలేదు. వాణిజ్యం పన్నుల అధికారి మాకంపెనీని సందర్శించి వుండకపోయినా ఆ అమ్మకాలను చిరా, అవర్జాలలో నమోదు చేసివుండేవాళ్ళము. వాణిజ్య పన్నుల అధికారి అవలంభించిన అమ్మకాల అంచనా విధానం అవాస్తవమైనది. ఫిర్యాదు చేసే ముందు పన్నుల మొత్తాన్ని డిపాజిట్ చేయాలని ఒకవేళబలవంతపన్నుండు వలన ఫిర్యాదు చేసుకునే అవకాశం కూడా మాకు లేకుండా పోయింది.

పన్నులు, పెనాల్టీ వసూలును శాశ్వతంగా అపవేయాలని న్యాయమూర్తి తీర్పు చెప్పారు. పై ఉత్తర్వును జారీచేశారు.

అధిక పన్నులు వసూలు చేయరాదు

హైదరాబాదు, ఆగస్టు 18

నెల్లూరు రేట్ పేయర్స్ సంఘం వారు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఒక రిట్-అర్జీని దాఖలు చేశారు. రిట్ అర్జీ పరిశీలనకు న్యాయమూర్తి శ్రీ ఎ. ఎస్ శ్రీనివాసాచారి అనుమతించారు.

హెచ్చించిన పన్నులను వసూలు చేయరాదని నెల్లూరు నగరపాలక సంఘాన్ని ఆదేశిస్తూ పై ఉత్తర్వును జారీ చేశారు.

రేట్ పేయర్స్ సంఘం తరపున న్యాయవాదిగా శ్రీ ఎ. గంగాధర్‌రావు వాదించారు.

భారత-పాక్ లమధ్య విభేదాలు

రెచ్చకొట్టడం తన అభిమతం కాదని జఫ్రుల్లాఖాన్

న్యూయార్కు, ఆగస్టు 18

సమితి సర్వసభ్య సమావేశంలో భారత-పాకిస్తాన్ విభేదాలను రెచ్చగొట్టడం తన అభిమతం కాదని సమితిలోని పాకిస్తాన్ నూతన ప్రతినిధి సర్ మహమ్మద్ జఫరుల్లా ఖాన్ అన్నారు.

సమితి సమావేశం జరుగుతున్నదికాబటి కాశ్మీర్ సమస్యను భద్రతా సంమానికి సమర్పించ దలచలేదని శ్రీ ఖాన్ అన్నారు.

కాశ్మీర్ సమస్యపై సమితిలో చర్చించే భారత ప్రతినిధి వర్గానికి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నాయకత్వం వహిస్తారు.

సోవియట్ దేశంలో భాషాసమస్యా పరిష్కారం

1917 అక్టోబరు సోషలిస్టు మహా విప్లవానికి ఏంతోముందే వి. ఐ. లెనిన్, జాతీయ సమస్యపై ప్రజాస్వామిక వాంచలను నిర్వచించారు. "ఏజాతికిగాని ఏభాషకుగాని అధికత్వ ఏమీ వుండరాదు. అల్ప సంఖ్యాక జాతులపై వత్తిడి ఏమీ వుండరాదు ఏమాత్రముఅన్యాయము జరుగరాదు" అని వారు వ్రాశారు. భాషావిషయమై కార్మికుల విధానాన్ని గురించి ప్రసావిస్తూ "ప్రజాస్వామిక ప్రభుత్వం వివిధ భాషలకు పూర్తి స్వాతంత్ర్యాన్ని జేషరతుగా గుర్తించాలని ఒక్కొక్క భాషకు ప్రత్యేక అధికృత వుండరాదని" వారు అన్నారు.

"అధికారభాష అనేది తప్పని సరిగా అవసరమా" అనే వ్యాసంలో రష్యన్ మార్క్సిస్టుల దృక్పథాన్ని ఈ క్రిందివిధంగా వి. ఐ. లెనిన్ వివరించారు. "ప్రత్యేకమైన అధికార భాష అవసరంలేకుండా వుండటం, అన్ని స్థానిక భాషలలోనూ బోధించే పాఠశాలలు ఉండటం ఏ ఒక్క జాతికైనా వున్న ప్రత్యేక వసతులను రద్దుచేసే రాజ్యాంగ చట్టం వుండటం, అల్పసంఖ్యాకజాతులపైన కట్టుబాట్లను తొలగించటం అవసరమని రష్యన్ మార్క్సిస్టులంటారు....

వివిధజాతులకు, వారి భాషలకు సమానత్వం వుండాలని విప్లవానికి ముందే వి. ఐ. లెనిన్ చేసిన సూత్రమే సోవియట్ దేశ జాతీయవిధానానికి మూలమయింది. 1917 లో ప్రచురించబడిన రష్యా ప్రజల హక్కుల ప్రకటనలో అన్ని జాతుల, భాషల సమానత్వం పునరుద్ఘాటింపబడింది. సోవియట్ దేశం ఎల్లప్పుడూ లెనిన్ జాతీయ విధానాన్నే అనుసరిస్తోంది. సోవియట్ సమాఖ్య సుప్రీమ్ సోవియట్ చేసిన శాసనాలన్నీ యూనియన్ రిపబ్లిక్కుల భాషలన్నింటిలోనూ ప్రచురింపబడుతున్నాయి.

అన్ని జాతుల పూర్తి సమానత్వం

సోవియట్ దేశం, యూనియన్, స్వతంత్ర సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్కుల రాజ్యాంగ చట్టములో సోవియట్ యూనియన్‌లోని ప్రజలందరికి సమాన హక్కులు కల్పింపబడ్డాయి సోవియట్ దేశ రాజ్యాంగ చట్టములోని 123 వ అర్టికల్ ఇలా వుంది. సోవియట్ దేశంలోని ప్రజలకు, వారు ఏ జాతికి చెందినవారైనా అరికంగానూ, ప్రభుత్వంలోను, సాంస్కృతికంగాను, రాజకీయంగాను, ఇంకా ఇతర ప్రజా కార్యక్రమాలలో వేటిలోనైనా సరే సమాన హక్కులు వుండాలనేది ఉల్లంఘించరాని సూత్రము.

"హక్కుల మీద ప్రత్యక్ష, పరోక్ష కట్టుబాట్లుగాని, జాతులు అధారంగా ప్రత్యేక వసతులను పొందుటకు కల్పించడంగాని జాతుల మధ్య పరస్పర ద్వేషం, నిరసన కల్పించటంగాని నిషేధమైనవి."

యూనియన్, స్వయం పాలిత రిపబ్లిక్కుల రాజ్యాంగ చట్టములు అయా రిపబ్లిక్కులలో నివసించే వివిధ జాతుల, భాషల సమానత్వాన్ని కాపాడుతాయి. ఉదాహరణకు తాజిక్ సోవియట్ రిపబ్లిక్కు రాజ్యాంగ చట్టం ప్రకారం తాజిక్ సుప్రీమ్ సోవియట్ ఆమోదించిన న్యాయసూత్రాలు తాజిక్, ఉజ్బెక్ రష్యన్ భాషలలో ప్రచురింపబడుతాయి

సోవియట్ యూనియన్‌లోని ప్రజలందరికి నిర్బంధమైన అధికార భాష అంటూ, ఏ ఒక్కటి లేదు. ప్రతిజాతికి, ఆ జాతి సంస్కృతినీ, దేశ వ్యవహారాన్ని దాని జాతీయ భాషలో పెంపొందించుకొనే హక్కువుంది.

జాతీయభాష, సాహిత్యాభివృద్ధి

సోవియట్ యూనియన్‌లోని దాదాపు 50 జాతులు, తమ జాతి అక్షర వ్యవస్థను సోవియట్ కాలంలోనే ఏర్పాటు చేసుకున్నాయి సోవియట్ యూనియన్‌లోని పాఠశాలల్లో 70 భాషల్లో బోధన జరుగుతుంది. పైన్సు టెక్నాలజీ, సాంఘిక, రాజకీయ సాహిత్యం, పాఠ్య పుస్తకాలు ఆ భాషలన్నింటిలోనూ ప్రచురింపబడుతున్నాయి సోవియట్ యూనియన్‌లోని వివిధ జాతుల ప్రజలు దేశ ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో విజయవంతంగా పాల్గొనడానికి వీలుగా తమ విద్యనభివృద్ధి చేసుకున్నారు. సోవియట్ దేశ ఉత్తర ప్రాంతంలోని చిన్న చిన్న జాతులు కూడా, ఆర్థికంగా. రాజకీయంగా సాంస్కృతికంగా గొప్ప అభివృద్ధిని సాధించారు. ఛుక్చా రచయిత వైరిత్కావ్, ఐ. ఇప్రోమిన్ (నెనెట్స్). ఎ. సమర్ (ననాయ్) ఎన్. తరబుకిన్ (ఎవాన్) తదితర రచయితల రచనలు సోవియట్ దేశంలోను, బయట కూడా బహుళ ప్రచారంలో వున్నాయి. ఈ జాతుల ప్రజలలోనుండి చాలమంది శాస్త్రజ్ఞులు కూడా తయారయ్యారు

సోవియట్ దేశంలోని పెద్ద జాతులు, ముఖ్యంగా ట్రాన్స్‌కాకేషియా, మధ్య ఆసియా జాతులు వివిధ విజ్ఞాన విషయాలలో తమ జాతీయ పరిశోధనా సంస్థలు, అకాడమీలు నెలకొల్పుకొన్నాయి. వారిలో అనేక మంది ప్రముఖ శాస్త్రజ్ఞులు వున్నారు.

జాతీయ సాహిత్యాలు అద్భుతమైన అభివృద్ధిని పొందాయి. ప్రముఖులైన నవలా కారులు. కవులే దీనికి కార్యకారణం. సోవియట్ యూనియన్‌లోని ప్రతి రిపబ్లిక్కు తమ జాతీయ భాషలో వ్రాయగల అనేక మంది రచయితలను గూర్చి గర్వపడుతుంటుంది

ఉజ్బెగ్ రచయితలైన అబుల్లా ఖాదిర్, గఫూర్ గుల్యామ్, ఖమీద్ అలీలస్ జహాన్, కె. యాషెన్, బుల్‌సియాకనయిత్రి టి, భట్టాక్, ఇంకా ఇతర రచయితల కీర్తి సోవియట్ దేశ సరిహద్దుల నధిగమించి ఇంకా చాలావరకు వినరించింది.

రష్యన్ భాష స్థాపనం

సోవియట్ దేశంలోని వివిధ జాతీయ సాహిత్యాలు, భాషల అభివృద్ధివలన, సోవియట్ దేశ ప్రజల జాతీయ సంస్కృతి అభివృద్ధిపై రష్యన్ భాష నత్రు, భావాలకు ఎట్టి ఆటంకము కలుగలేదు. రష్యన్ భాష సోవియట్ దేశంలో అధికార భాషకాదు అయినప్పటికి మహత్తర జాతీయ భాషగా అధునాతన శాస్త్ర పాంతిక విషయాలు వ్యక్తం చేస్తున్న భాషగా, ప్రజల మధ్య శాంతి స్నేహభావాలను వెదజల్లుతున్న భాషగా సోవియట్ ప్రజలందరూ రష్యన్ భాషను గౌరవిస్తారు. సోవియట్ దేశంలో రష్యన్ భాషాప్రాంతం వెలుపలి పాఠశాలల్లో విద్యార్థులు తమ జాతీయ భాషతో

ప్రొఫెసర్! జి. సెర్‌డ్యుచెంకో

జాతీయ భాషలో పెంపొందించుకొనే హక్కువుంది.

పాటుగా రష్యన్ భాషను ఐచ్ఛికంగా నేర్చుకుంటుంటారు

"నిర్బంధ ప్రభుత్వ భాష అవసరమా

వాడవాడల స్వాతంత్ర్య దినోత్సవాలు

ఆకాశవాణి

ఆదివారం
20-8-61

హైదరాబాదు-ఎ

405.4 మీ (740 కిలోసై)

ప్రసారము 1

ఉ॥ 6-30* సుప్రభాత్, 6-35 భక్తిరంజని, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తెలుగులో వార్తలు, 7-15 'అమరవాణి', 7-30 గోవింద రావు దంతాలే 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 హిందీలో వార్తలు 8-30 ఇండియన్ మార్ట్యూన్స్ 8-30 సుబద్ర సంగీత్ 8-45 పిల్లలకు పాటలు 9-00 'బచ్చోంకిలియే' 9-30ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ॥12-30 చిత్రజగత్ 1-00రంగ పల్లి 1-45 విరామ సంగీత్ 1-50 తెలుగులో వార్తలు 2-00 ప్రాదేశిక్ సుగమ్‌సంగీత్ 2-10ఉర్దూలో వార్తలు 2-20 బాలవినోదం 3-00 కదంబ కార్యక్రమము 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సా॥ 6-00స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 నగరవాణి 7-00 తెలుగులో వార్తలు7-15కన్నడ శ్రోతలకు లలితసంగీత్ 7-30మధురిక 8-00 చిత్రసీమ 8-30 గోవిందరావ్ దంతాలే: భయాల 9-00 ఆంగ్లమునవార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-45 గోవిందరావ్ దంతాలే: భయాల్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

49.03 మీ. (6120 కిలో సై)

ప్రసారము 1

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె 6-45 ఫి.వి. వెంకటేశం9-30ప్రసార సమాప్తి.

42.03 మీ. (71.40 కిలో సై)

ప్రసారము 2

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె 1-30 శాస్త్రీయ సంగీతం 2-20 హైదరాబాదు ఎ వలె 4-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

60.12 మీ. (4990 కిలో సై)

ప్రసారము 3

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 వి.వి. వెంకటేశం 8-00 హైదరాబాదుఎవలె 9-15 'టాగూర్, ది హ్యూమనిస్ట్ 9-30 హైదరాబాదు ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ప్రసారము 1

ఉ॥6-30 శుభోదయం, 6-35 భక్తిరంజని, 6-55 ప్రసార విశేషాలు, 7-00 తెలుగులో వార్తలు, 7-15 'అమరవాణి' 7-30 త్యాగరాజ కృతి సమాస్నాయం 7-45 సంగీతశిక్షణ, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 హిందీలో వార్తలు, 8-30 పాలవల్లి ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ॥ 12-30 ఎమ్. ఎల్. వి. ఎస్. మహాలక్ష్మి 1-00 బిస్మిల్లాఖాన్: శహనాయ్ 1-30 లలిత సంగీతం 1-50 తెలుగులో వార్తలు, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రసారము 3

3-00 కదంబ కార్యక్రమము,4-00 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

ప్రసారం 4

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 కల్పలత-శ్రోతలు కోరిన పాటలు 8-00 వి ఎల్. జానకి రామ్: వీణ 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 లలితసంగీతం 9 45 వాద్య సంగీతం రంగమూల 10-00 ఎమ్. ఎల్. వి. ఎస్. మహాలక్ష్మి 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజామాబాద్ విద్యార్థిసంఘం

నిజామాబాద్, ఆగస్టు 18

నిజామాబాద్ జిల్లాలోని ప్రభుత్వ మాధ్యమిక పాఠశాల విద్యార్థి సంఘానికి శ్రీ హనుమంతు అధ్యక్షుడుగాను మహమ్మద్ అబ్దుల్‌సత్తార్ ఉపాధ్యక్షుడుగాను, వి. లక్ష్మణ్ కార్యదర్శిగాను, కొండలరావు ఎం సాయిలు, శంభులింగం సంయుక్త కార్యదర్శులుగాను ఎన్నికైనారు.

ముకాల్

అర్మూరు తాలూకాలోని ముకాల్‌లో స్వాతంత్ర్య దినోత్సవం జయప్రదంగా జరిగింది సర్పంచ్ శ్రీ గడ్డం నరసయ్య పతాకావిష్కరణ చేశారు.

పంచాయతీ సభ్యులు గ్రామ ప్రజలు ఉపాధ్యాయులు విద్యార్థులు యావన్మంది యీ కార్యక్రమంలో పాల్గొన్నారు: బడి పిల్లలందరికి మిఠాయిలు పంచిపెట్టారు

* * *

దొంతి

నర్సాపూర్ జిల్లాలోని దొంతి గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవం జయప్రదంగా జరిగింది

నాటి ఉదయం ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రభాత ఫేరి జరిపారు శ్రీ సురేంద్ర రెడ్డి పంచాయతీ కార్యాలయం ఎదుట పతాకావిష్కరణ చేశారు పాఠశాలముందు శ్రీ సదానంద గౌడ్ పతాకావిష్కరణ చేశారు

గ్రామము నుండి ప్రభుత్వ రోడ్డు వరకు రోడ్డు వేయటానికి సంకల్పించారు. శ్రీ సురేంద్రారెడ్డి యీ రోడ్డు నిర్మాణానికి ప్రారంభోత్సవం చేశారు. రోడ్డు పోయుటకై భూమిని శ్రీ రాచకొండ నర్సింగరావు, శ్రీ గురవు దుర్గయ్య, శ్రీ కొప్పులవల్లి శ్రీ రాములు దానమొసంగారు మధ్యాహ్నం విద్యార్థుల ఆటల పోటీలు జరిగాయి.

విద్యార్థులు విచిత్రవేషధారణ పాటకచేరి మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలు జరిపారు. పోటీలలో గెలిచినవారికి శ్రీ సురేంద్రరెడ్డి బహుమతి ప్రదానం చేశారు.

* * *

దరిపల్లి

మెదక జిల్లా దరిపల్లి గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఈశ్వరయ్య ఉపాధ్యాయులు శ్రీ రాజమౌళి, శ్రీ కె. నారాయణ మున్నగువారు విద్యార్థులతో కలిసి ప్రభాతఫేరి జరిపారు.

తరువాత శ్రీ ఈశ్వరయ్య పతాకావిష్కరణ చేశారు.

పంచాయితీ అధ్యక్షుడు శ్రీ వి. కాశయ్య పంచాయతి భవన కార్యాలయంలో పతాకావిష్కరణ జరిపారు. వాటి మధ్యాహ్నం విద్యార్థుల ఆటల పోటీలు జరిగాయి.

విద్యా కమిటి ఉపాధ్యక్షుడు శ్రీ గోవిందరెడ్డి గెలిచినవారికి బహుమతు లిచ్చారు.

శ్రీ వి కృష్ణారెడ్డి, శ్రీ మాణిక్యరెడ్డి శ్రీ టి. హన్మంతరెడ్డి శ్రీ టి విఠల్‌శర్మ, శ్రీ టి. సీతారాములు శర్మ మున్నగువారు యీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

* * *

నల్లకుంట ఉన్నతపాఠశాల

హైదరాబాద్‌లోని నల్లకుంటలో యస్. వి యస్. ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం జరిగింది

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ యస్. అనంత నారాయణ అయ్యర్ పతాకావిష్కరణ చేశారు.

గౌరవ కార్యదర్శి శ్రీ ఖండవిల్లి లక్ష్మీరంజనం అతిథులకు స్వాగతం చెప్పారు.

తరువాత జాతీయ గీతాన్ని ఆలపించారు.

* * *

ఘటకేశ్వరం

స్థానిక యువజన సంఘం వారు స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రభాత్‌ఫేరి జరిపారు. శ్రీ కె. లక్ష్మారెడ్డి పతాకావిష్కరణ చేశారు.

విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామంలోని ప్రముఖులు, గురుకుల విద్యార్థులు యీ ఉత్సవాలలో పాల్గొన్నారు.

తరువాత ఆటల పోటీలు జరిగాయి.

* * *

ఎల్లారెడి పల్లె

నిజామాబాదు తాలూకాలోని ఎల్లారెడి యువజన సంఘం వారు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ప్రభాత్ ఫేరి జరిపారు పబ్బారి శ్రీ శంకరయ్య పతాకావిష్కరణచేశారు

వారి అధ్యక్షతనే బహిరంగ సభ జరిగింది. మధ్యాహ్నం యువజన సంఘం వారు గ్రామమునుండి ఒక మైల్ రోడ్డు శ్రమదానంలో నిర్మించారు:

సాయింత్రం బహిరంగసభ జుర్రకథ జరిగాయి.

* * *

రాంనగర్

స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీ టంగుటూరి అంజయ్య పతాకావిష్కరణ చేశారు. శ్రీ యస్. రత్నం. శ్రీమతి విజయమ్మ స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యంపై ప్రసంగించారు

తరువాత మాస్టర్ దానయ్య ఆధ్వర్యాన ఆటల పోటీలు జరిగాయి

* * *

ఏలూరు

ఈ సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల్లో ఏలూరులో ఒక విశేషం కన్పించింది. పట్టణ కాంగ్రెస్ అధ్యర్యాన జరిగిన ఆగస్టు 15 ఉత్సవాల్లో ప్రముఖ కాంగ్రెసువాది గాంధీ భక్తుడు నిస్వార్థ ప్రజాసేవకుడు అజాతశత్రువు వుండిపోయిన శ్రీ గరికి పాటి జోగయ్య శర్మ జాతీయపతాకాన్ని ఆవిష్కరించడం అనేకమందికి ఆనందం కలిగించింది శ్రీ పార్వతీశం వందన సమర్పణ చేశారు ఆ పిమ్మట పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు.

* * *

శనగపప్పు బజారులో

శనగపప్పు బజారులో యువజన కాంగ్రెస్ అధ్యర్యాన జరిగిన బహిరంగసభకు శ్రీ పార్వతీశం అధ్యక్షత వహించారు అయనే జాతీయ పతాకాన్ని కూడా ఆగస్టు 15న ఆవిష్కరించారు. శ్రీయుతులు కొప్పుల సత్యనారాయణ యిన్ వి రామశర్మ గార్లు స్వాతంత్ర్య పోరాట గాథను క్లుప్తంగా వివరించారు.

(స్వ. వి)

* * *

పిప్పర

పిప్పర గ్రామాన శ్రీ యుతులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి తుమ్మలపల్లి సూర్యనారాయణమూర్తి ఉన్నతపాఠశాల సరస్వతీ గ్రంథాలయం మొదలగు భవనాలవద్ద పతాకాలు ప్రతిష్ఠించారు. సాయంకాలం సభలోవారు పలువురు ప్రసంగించారు.

గాంధి విజ్ఞాన వికాస మందిరం

తాడేపల్లిగూడెం గాంధీ విజ్ఞాన వికాస మందిరంవారు కూడా స్వాతంత్ర్యోత్సవవార్షికోత్సవం జరిపారు తాడేపల్లిగూడెంలో సాంస్కృతిక కళాక్షేత్రం, శ్రీ విఘ్నేశ్వరాలయం వర్తక సంఘంవద్ద శ్రీ యుతులు రావూరి అప్పారావు, చక్కా అప్పారావు, ముదం సత్యనారాయణ పతాకాల ప్రతిష్ఠించారు.

* * *

పెంటపాడులో

కస్పా పెంటపాడు గ్రామంలో బహిరంగసభ కధ్యక్షత వహించిన పశ్చిమ గోదావరి జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ యు. ఎస్ బాబాజీ బడిపిల్లలకు మధ్యాహ్నభోజన వసతులు కల్పించుట, ఉచితంగా దుస్తులు ఇచ్చుటలో పెంటపాడు బ్లాకు పంచాయతీ సమితి జిల్లాలో అగ్రస్థానంలో వుందన్నారు.

స్వాతంత్ర్యదిన వార్షికోత్సవ సందర్భమున జరిగిన ఈ సభలో శ్రీ జీవాజీ 85 రూపాయలు బడిపిల్లలకు దుస్తులు పంచారు. శ్రీ కె. బాపిరాజు పలకలు పుస్తకాలు పంచారు. శ్రీ కాకి సూర్యారావు మిఠాయి పంచారు. శ్రీ తోట సత్యనారాయణ పతాకం ప్రతిష్ఠించారు. సభలో సమితి అధ్యక్షుడు శ్రీ పమల సత్యనారాయణ, బ్లాకు అభివృద్ధి శాఖాధికారి శ్రీ జనార్దనరావు, విద్యావిస్తరణాధికారి శ్రీ సిరిగిపిడి సూర్యనారాయణ శ్రీ తోట సత్యనారాయణ ప్రసంగించారు.

* * *

ఇస్మాయిల్ ఖాన్ పేట

జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఇస్మాయిల్‌ఖాన్ పేటలో స్వతంత్ర దినోత్సవ కార్యక్రమము వైభవోపేతంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు త్రివర్ణ పతాకము నెగురవేసి దాని ప్రాశస్త్యము మనగడించారు. బహిరంగసభ శ్రీ అంజిరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయులు, మరియు పురప్రముఖులు ఉపన్యసించారు. పాయంత్రము అటల పోటీలు జరిగాయి. రాత్రి 9 గంటల నుండి "శాంతి" అనునాటకాన్ని బాల బాలికలు ప్రదర్శించారు.

* * *

కరీంనగర్

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఇక్కడ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో శ్రీమతి రాజేశ్వరమ్మ పతాకావిష్కరణ చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వి. తిరుపతి రావు పొతగంజులోని మండల కాంగ్రెస్ కార్యాలయంలో పతాకావిష్కరణ చేశారు.

పురపాలక సంఘ కార్యాలయం వద్ద సంఘ అధ్యక్షులు శ్రీ కాజీ మొహ్మద్ బషీరుద్దీన్ పతాకావిష్కరణ చేశారు.

ఈ కార్యాలయం వద్ద నెహ్రూ ప్రసంగాన్ని రికార్డు చేశారు.

జిల్లా పరిషత్తు కార్యాలయంలో పరిషత్తు అధ్యక్షులు శ్రీ జె. చొక్కారావు పతాకావిష్కరణ చేశారు బ్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్యాలయంవద్ద ఐ. యన్. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ పి అప్పారావు పతాకాన్ని ఆవిష్కరించారు

పోలీసు మైదానంలో జిల్లా కలెక్టరు శ్రీ నూరుల్ హసన్‌ఖాన్ జెండా వందనం చేశారు సైనిక వందనం జరిగింది

ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు మిఠాయిలు పంచి పెట్టారు

పోలీసు మైదానంలో బాలుర ఆటల పోటీలు జరిగాయి

నేటిరాత్రి ప్రభుత్వ బహుళార సాధకోన్నత పాఠశాలలో ఫిలిం ప్రదర్శన జరిగింది

* * *

మహాత్మాగాంధీ లైబ్రరీ

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో అడిగ్మెంట్ లోని గ్రంథాలయ సహాయ కార్యదర్శి శ్రీ పి సత్తెయ్య పతాకావిష్కరణ చేశారు జాతీయగీతం పాడారు సభ్యులందరూ సమావేశమయ్యారు పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు మన జాతిపిత సంపాదించిన స్వాతంత్ర్యాన్ని సంరక్షించుకోవలసిన బాధ్యత మనపై మన భావితరంపై ఎంతయో ఉన్నదని శ్రీ పి సత్తయ్య ప్రసంగిస్తూ అన్నారు

* * *

గుంటూరు

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో నగరంలో ఆనందోత్సవాలు వెల్లివిరిశాయి పోలీసు పరేడు గ్రౌండ్సులో జాయింటు కలెక్టరు శ్రీ దొరైస్వామి పోలీసు అభివందనాలను స్వీకరించారు జిల్లా పరిషదధ్యక్షులు శ్రీ మేడూరి నాగేశ్వరరావు సభాధ్యక్షత వహించారు.

శ్రీయుతులు చేబ్రోలు హనుమయ్య ఎం ఎల్ ఏ కొత్త వెంకటేశ్వర్లు పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు తమ్మా రంగారెడి బి. ఏన్ టి యు సి జిల్లా కార్యదర్శులు అధ్యక్షులు ప్రభృతులు నగరంలోని 18 స్థలాల్లో కాంగ్రెసు పతాక వెగురవైచినారు.

సాయంకాలం శ్రీ వి సత్యనారాయణ (జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు) అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో శ్రీయుతులు షేక్ గాలిబ్ ఎం ఎల్ సి. వెంకటరెడ్డి, కోటేశ్వరరావు నాగేశ్వరరావు ప్రభృతులు, కాంగ్రెసు సంస్థను పటిష్ఠపరచవలసినదిగా కొందరు ఉపన్యసించారు.

* * *

తిరుపతి

శ్రీ వెంకటేశ్వర ఓరియంటల్ హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరిపారు. తిరుమల నాగేశ్వరం పాఠశాలవారు కూడా యీ ఉత్సవాలలో పాల్గొన్నారు.

తిరుమల దేవస్థానం పేష్కారు శ్రీ టి దేవరాజ్ పతాకావిష్కరణ చేశారు.

ప్రధానోపాధ్యాయుడు శ్రీ టి విధామానుజాచార్య అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీ టి వి. కృష్ణమాచారి వందన సమర్పణ చేశారు. విద్వాన్ డి. పిచిహరి నాగభ్వేరంపై జాతీయగీతాన్ని ఆలాపించారు.

* * *

ఎన్నవల్లివారి పేటలో

ఏలూరు పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ సిరిహరశెట్టి సత్యనారాయణ ఎన్నవల్లివారి పేటలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల వందర్భంలో జాతీయ పతాకాన్ని అవిష్కరించారు పురపాలక సంఘ కమిషనర్ శ్రీ మోహనరావు "స్వాతంత్ర్యం — పౌరులు — విధులు" గురించి ప్రసంగించారు. శ్రీ యేసుపాదం పిల్లలకు మిఠాయి పంచి పెట్టారు

* * *

బాలికల సెకండరీ టెర్షియనింగు పాఠశాలలో

ఏలూరు బాలికల సెకండరీ ట్రైనింగు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో శ్రీ కిర బ్రహ్మయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కె సుగుణ "స్వాతంత్ర్యం అంటే ఏమిటి," అను విషయంపై మాటాడారు. శ్రీమతి ఏ. లక్ష్మీదేవి కూడా ప్రసంగించారు.

* * *

పడమటి వీధిలో

ఏలూరు పడమటి వీధిలోని యువజన వ్యాయామ సంఘం కార్యాలయ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ సభ జరిగింది శ్రీ శీర్ల బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. అనేక మంది మాట్లాడారు.

* * *

సుంకిడి

ఆదిలాబాద్ జిల్లాలోని సుంకిడి గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవం జరిగింది. ఉదయం ప్రభాత్ ఫేరి జరిగింది.

సర్పంచ్ శ్రీ అల్లూరి కేశవరెడ్డి పతాకావిష్కరణ చేశారు.

బేసిక్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శ్రీ గప్తా జెండాను ఎగురవేశారు పిల్లలకు ఆటల పోటీలు జరిగాయి. పిల్లలందరికి మిఠాయిలు పంచిపెట్టారు.

శ్రీ అల్లూరి కేశవరెడ్డి అధ్యక్షతను రాత్రి బహిరంగసభ, బుర్రకథ జరిగింది.

* * *

విజయవాడ

స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంలో విజయలక్ష్మి పండిట్ చౌక్ లో శ్రీ విళ్ళా వెంకటరత్నం అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ప్రసంగించారు.

శ్రీ మరుపిళ్ళచెట్టి యం. యల్. ఎ, శ్రీ జి యస్. రాజు ప్రసంగించారు.

కాంతికళా సమితివారు 'అల్లూరి సీతారామరాజు' నాటకాన్ని ప్రదర్శించారు.

రాబోయే ఎన్నికల దృష్ట్యా యీవేడి ఉత్సవాలు హుర్యంకవ్వా వైభవంగా జరిగాయి.

కాంగ్రెస్ కార్యాలయంవద్ద శ్రీ యం చిట పతాకావిష్కరణచేశారు

పుడ్ పేట లో జరిగిన సభలో శ్రీ డి. వీరరాఘవయ్య, శ్రీ చెన్నుపాటి రామకోటయ్య, శ్రీ యం. వెంకటరామయ్య, శ్రీ యస్. కోటేశ్వరరావు ప్రసంగించారు.

కాంగ్రెస్ ప్రచారక సమితి కార్యాలయంవద్ద శ్రీ కాళేశ్వరరావు పతాకావిష్కరణ చేశారు. శ్రీ జి. యస్ రాజు, శ్రీ యం. శ్రీ రామమూర్తి, శ్రీ కె. రాఘవరావు, శ్రీ పి. రామకృష్ణారెడ్డి ప్రసంగించారు.

గవర్నరుపేట, మాచవరం, సత్యనారాయణపురం, లాయిస్రుపాలెం, ముత్యాలంపాడు, విద్యాధరపురం అజిత్‌నగర్, భవానిపురం, గొల్లపూడి కేంద్రాలలో శ్రీ కాళేశ్వరరావు పతాకావిష్కరణ చేశారు.

ప్రభుత్వ సంగీత కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీ బాలమురళీకృష్ణ పతాకావిష్కరణ చేశారు. శ్రీ యం. వి. రామమూర్తి, విద్యార్థులు తమ గాత్ర సంగీతంతో సభ్యులను ఆనందపరచారు.

భారతీయ మహిళామండలి కార్యాలయం వద్ద శ్రీమతి అచ్చమాంబ పతాకావిష్కరణచేశారు.

ఆయుర్వేద మహామండలివద్ద శ్రీ కవిరాజ్ మోహన్ పతాకా విష్కరణ చేశారు.

కాంగ్రెస్ అభ్యర్థుల దరఖాస్తుల పరిశీలన

(ఆంధ్రభూమి విలేకరి)

ఏలూరు, ఆగస్టు 18

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు కాంగ్రెస్ అభ్యర్థుల దరఖాస్తులను విచారించేందుకు పరిశీలకులుగా నియమింపబడిన శ్రీయుతులు గొటిపాటి బ్రహ్మయ్య యమ్ మూర్తనారాయణ గార్లు ఇక్కడకు వచ్చారు పిరతోబాటు అభ్యర్థుల మంచి చెడలు నిర్ణయించడంలో సిఫార్సు చేయడానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ విజయ నరసింహారాజు కూడా వున్నారు

ఏలూరు దెందులూరు నియోజకవర్గాలలో పోటి చేయడానికి దరఖాస్తులు పెట్టుకున్న ఆయా అభ్యర్థులు గురించి భిన్నమైన అభిప్రాయాలు గలవారు. బలపర్చేవారు సుమారు 225 మంది తమ తమ భావాలను కమిటీముందు స్వేచ్ఛగా చెప్పదించారు పీరంతా పంచాయతీలకు కాంగ్రెస్ సంఘాలకు చెందినవారు పార్లమెంట్ అభ్యర్థి గురించి కూడా విచారణ జరిగింది ఏలూరు పట్టణమంతా ఒకవైపు స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల వందడిలో వుండగా ఇటు కాంగ్రెస్ వాదులు ఈ 'సిఫార్సు' కోలాహలంతో విసుగు విరామం లేకుండా తిరిగారు క్రైస్తవులు కూడా తమ విజ్ఞప్తులను అందజేశారు.

పంచదార పరిశోధనకై ఉపసంఘ నియామకం

కొల్హాపూర్ ఆగస్టు 18

పంచదార చెఱకు పరిశోధనారంగంలో యింతవరకూ జరిగిన కృషిని సమీక్షించడానికి దేశంలోని భవిష్యత్ అవసరాలను సమర్థింపు చేయడానికి అందుకనగలిగిన తాకత్యాలను మార్చించడానికి ఇక్కడ యిక్కడ సమావేశమైన భారత కేంద్ర చెఱకు సంఘం ప్రత్యేక సమావేశం ఒక ఉపసంఘాన్ని నెలకొల్పింది కేంద్ర ఆహారవ్యవసాయ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ యల్ జి రాజ్‌వాడి ఆ సమావేశానికి అధ్యక్షత వహించారు ఆ ఉపసంఘం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోగా తమ నివేదిక పూర్తిచేసి రాష్ట్రాలు తమ పరిశోధనా పథకాలను పునర్నిర్మించుకోడానికి వీలుగా ముందరనే, ప్రస్తుత ప్రాతిపదికపై 1962 మార్చి అఖరు వరకూ రాష్ట్రాల పథకాలకు కేంద్ర చెఱకు పరిశోధనా పథకాలకు అవసరమైన సహాయం అందించాలని నిర్ణయించారు

నాణ్యాన్ని బట్టి చెఱకు ధరను నిర్ణయించ తలపెట్టినందున నాణ్యం పట్ల ఎక్కువ శ్రద్ధ వహించాలనీ కూడా సూచించారు

కూచిపూడి నాట్యప్రదర్శనము

నాట్యాచార్య కోరాడ, శ్రీమతి యింద్రాణీలచే

న్యూఢిల్లీ ఆగస్టు 18

నాట్యాచార్య శ్రీ కోరాడ నరసింహారావు శ్రీమతి యింద్రాణి రెహమాన్ గారు తమబృందముతో కలసి భారత రాజధాని నగరమగు ఢిల్లీలో భారతీయ నాట్యసంఘమువారి అధ్వర్యమున సప్రదర్శనలు ది 13, 14 తేదీలు వరుసగా కూచిపూడి నాట్య ప్రదర్శనములు యిచ్చారు

ఈ నాట్య ప్రదర్శనమునకు ఆల్ ఇండియా సంగీతనాటక ఎకాడమి ఉపాధ్యక్షురాలు శ్రీమతి కమలాదేవి చట్టోపాధ్యాయ అధ్యక్షత వహించారు. ప్రత్యేకాహుతులుగా అమెరికన్ రాయబారి శ్రీ గాల్‌బ్రైత్ మరియు భారత సాంస్కృతిక శాఖామాత్యులు శ్రీ హుమయూన్ కబీర్ హాజరైనారు.

వారి ప్రదర్శనములో ప్రేక్షకులను సమ్మోహితులను గావించినది శ్రీ వెంకటేశ్వర విలాసమను యక్షగానము ఇందలి కథావస్తును తిరుమలేనుడగు వెంకటేశుడు పద్మావతీ దేవిల వరిణయగాథ శ్రీ వెంకటేశ్వరుడుగా శ్రీ కోరాడ శంకర్, చక్కని అభయ కటి హస్తములతో విశిధ మణుల కాంతులతో దిదివ్యమానముతో వెలుగొందు కిరీటము ఫాల భాగమున విశాలతిలకనామము రమణీయముగా సమర్చబడిన మకర తోరణము మధ్య సాక్షాత్తు శ్రీ వెంకటేశుడుగా ప్రేక్షకులను ఆశ్చర్య చకితులను గావించిరి. పద్మావతిగా శ్రీమతి యింద్రాణి ప్రేక్షకుల హృదయములను హత్తుకు పోయింది.

మర్గియ మెడూక శబం, శివలీలలు కిరాతార్జునీయము, మహిషాసుర మర్దని నృత్యములు ప్రేక్షకులను ఉర్రూత లూగించినవి రాజధానిలో ప్రముఖ పత్రికలన్ని యక్షగానముగా కూచిపూడినాట్యమును పేర్కొన్నవి. స్టేట్స్‌మన్ టైమ్సు ఆఫ్ యిండియా—శ్రీ కోరాడ కళావిశిష్టతను పందుకొన్న నర్తకుడు ఎటిభావములైనను అవలీలగా ప్రేక్షకులకు అందచేయగల ఉత్తమ నర్తకుడు-కీర్తించినవి.

ప్రదర్శనానంతరము భారతీయ నాట్య సంఘమువారు శ్రీ కోరాడ శ్రీమతి యింద్రాణి గార్లను పూలమాలలతో సన్మానించారు.

తిరుపతి దేవస్థానానికి మరో 10 బస్సులు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

తిరుపతి, ఆగస్టు 18

రాబోయే బ్రహ్మోత్సవంనాటి నుంచి మరో 10 బస్సులు దేవస్థానం వారి రవాణాశాఖ క్రింద నడపగలవని తిరుమల- తిరుపతి దేవస్థానం ధర్మకర్తల సంఘాధ్యక్షుడు శ్రీ పి యస్. అప్పారావు విలేకరులతో చెప్పారు.

తిరుపతి తూర్పు రైల్వే స్టేషను నుంచి ఇక్కడ నూతనంగా నెలకొల్పబడిన రెండు సత్రాలకు ఓపెన్ బ్రిడ్జిని నిర్మించమని రైల్వేమంత్రిని కోరదలచినట్లుకూడా ఆయన చెప్పారు

పాపనాశనం జలపాతాలకు పైగా ఉన్న తీర్థప్రదేశాలకు వెళ్లడానికి యాత్రికులకు సౌకర్యం కల్పించేందుకు తను కొన్ని ప్రదేశాలను సందర్శించనున్నట్లుకూడా ఆయన చెప్పారు.

భారత ప్రభుత్వ స్కాలర్ షిప్పులకై గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 18

నిమ్నజాతులు, నిమ్నతెగలు,వెనుకబడిన తరగతులకు జెందినవారికి భారత ప్రభుత్వం ఇచ్చేస్కాలర్‌షిప్పులకొరకు1961-62 సంవత్సరానికి దరఖాస్తులు పెట్టడానికి గడువు పొడిగించబడినది.భారత ప్రభుత్వస్కాలర్ షిప్పుల పునరుద్ధరణకొరకూ 1961 ఆగస్టు 31 లోగా వీటిని కొత్తగా పొందడానికి 1961 సెప్టెంబరు, 25 లోగా సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టరు కార్యాలయంలో దరఖాస్తులు దాఖలు చేయవలెను.

స్వార్థానికేకాక దేశాభివృద్ధికి కూడా కృషిచేయాలి

ఆర్ బి. వి. ఆర్. ఆర్. సీ లక్ష్యాలలో శ్రీ బి. కె. నెహ్రూ ఉద్బోధ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఆగస్టు 18

స్వారానికేకాక ఇతరుల ప్రయోజనాల సాధనకు కృషి చేయడం ద్వారా దేశాభివృద్ధికి పరోక్షంగా శ్రమించాలని శ్రీ బి కె నెహ్రూ నిన్న ఇక్కడ ఆర్ బి వి ఆర్ ఆర్ సీ లక్ష్యాలతో ప్రసంగించారు. కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేస్తూ ఉద్బోధించారు

ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని అకౌంట్స్ భవనంలో ఈ సమావేశాల కార్యక్రమాన్ని రాజా బహదూర్ వెంకటరామారెడ్డి స్థిలకళాశాలలో నిర్వహిస్తున్నారు

పరస్పర రంగంలో అభివృద్ధి సేవా నిధి శూన్యమైపోయిందని శ్రీ నెహ్రూ అన్నారు పరిశ్రమలపైన ప్రభుత్వం విధించిన ఆంక్షలను పాక్షికీకరణ పథకం అంతర్భాగాలుగా అమలుపరచవలసి వస్తోందన్నారు పరిశ్రమల దీర్ఘకాలిక అవసరాలను తీర్చగలినంతగా దేశంలో ప్రస్తుతం ధనం వున్నదా అని తాను అనుమానిస్తున్నాడన్నారు వర్తకుల దృక్పథాలు మారాలన్నారు

ఈ సమావేశాలను ఏర్పాటు చేయడంలోని ఉద్దేశ్యాలను గురించి ఆచార్య వి వి రామనాథ్ ప్రసంగించారు ఏ కళాశాలకు చెందినవారైనా ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థుల మధ్య సన్నిహిత సంబంధం ఏర్పడడానికి ఈ ప్రసంగాల కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు.

"భారతదేశంలో పారిశ్రామికీకరణ పథకాలు అన్న అంశంపై అర్థ్ అండ్ కామర్స్ విశ్వవిద్యాలయ కళాశాల లెక్చరర్ శ్రీ వి ఎస్ జగన్నాథరావు ప్రసంగించారు. అదు నిక వ్యవసాయి పదతులను అనుసరిస్తూ పర్వతం తర్వాత గతిన పారిశ్రామికీకరణను సాధించడం అన్నవి అవినాభావ సంబంధం కల్గిన అంశాలన్నారు ప్రభుత్వరంగంలోని పరిశ్రమల నెదుర్కొంటున్న సమస్యలను గురించి ఆయన వివరించారు పర్దాల వారీగా పథకాలను రూపొందించకూడదనీ ఒక సమగ్ర సంమిత పథకా

వ్యాపార సరళి

[కొత్తూరు సీతయ్యగుప్త]

పోస్ట్ (4255)

శుక్రవారం, 18-8-1961

100 కిలో గ్రాముల తూకంలో

పసుపు బియ్యం	67-00	78-00
ముతక బిం	57-00	58 00
అప్పుళ్ళు	57 00	61-50
19 నెంబరు బిం	58-00	62 00
24 నెం బిం	65 00	67 00
యస్.కె కె బిం	68 00	65 00
సమ బిం	60-00	61-00
కె బి.	62-00	68 00
కె 12 బిం	61-00	62-00
తెల్ల జొన్నలు	36-00	40 00
పట్టి జొన్నలు	33 00	36 50
పత్తి జొం	32 50	33 50
నువ్వు	117 00	121 00
కందులు	40-00	48 50
ఎర్ర కందులు	36 00	37 00
పెసలు	25 00	40 00
మినుములు	55 00	59 00
అంకలు	—	—
పెసరగలు	44 00	48 00
ఉలవలు	34 00	35 00
వేరు	28 00	38 00
పుట్టి	90 00	140 00
వింతవేండు	60 00	100 00
ఉలిగడ్డ	29 00	32 06
పసుపు	59 00	62 00
నుక్క గోధుమ	59 00	60-00
సమములు	47 50	50 00
నువ్వులు	135 00	155 00
ఆలావిపలుకు	37 00	37-50
" పెదది	115 00	118-00
పత్తిగింజలు	30-00	36 25
మూవి 10 కి.గ్రా	20 37	—

పెద కందిపప్పు	59 00	61-00
చిన్నకందిపప్పు	53 00	54 00
మినప పప్పు	74 00	76 00
పెసరపప్పు	57-00	64 00
పెసర పప్పు	48 00	54 00
శనగపప్పు	52-00	53 00
అంకపప్పు	41-00	42 00
దనియాలు	75 00	80 00
ఇలాచికాయ	75-00	—

పిఠాపురం భూమయ్య వారాయణ

వెండి బంగారం నగలవరకులు

సెప్టెంబర్ బజార్

(పోస్ట్ : 5260)

తేలాపు బంగారం	144 25
కిసాన్ మార్కు బిళ్ళ	144 50
వెండి పంచ తులాలకు	2[illegible]6 0[illegible]
" తు 1 కి	2 40
నవరత్న	94 00

బొంబాయి మార్కెటు

బొంబాయి ఆగస్టు 18

ఒలియస్	
వెండి రేటి	202 75
వాయిదా	203 40
బంగారం రేటి	122 8[illegible]
వాయిదా	122 9[illegible]
నవరత్న	94 00

(ప్రతి రేటి (క్వింటాలు ధర)

బెంగాల్ దేశీ సు	229 00	268 00
ధోలేరా	213 00	219 00
జరిలా	229 00	256 9[illegible]
విజయవాడ	259-00	293 00
విదేశీ		
కార్నాక్	1625 00	1956 00
సూడాన్	1400 00	1705 00

మానెగింజలు (వాయిదా)

అముదాలు (పె)	71-50
(మా)	72 00
ఆవిశె (పె)	38 50
(ప్రతి గింజలు (పె)	97.00
మానె గింజలు (రేటి)	
వేరుపెసర పెదది	49 75
" (విజాం)	52 00
కోరమండల్	58 25
ఆవిశె (పెదది)	39 75
(చిన్నది)	37-75
అముదాలు (మద్రాసు)	34 50
(పెదది)	33 62
వేరుశనగ మానె (రేటి)	21 35
ఆవిపెనూనె (రేటి)	18 10
అముదం మొదటి పటు	15 90
రెండవ రకం	15 25
కొబ్బరి మానె	24 50
కర్పూరం (రేటి)	21 00
లవంగాలు (")	380 00
మిరియాలు (")	217 00
పాదరసం (")	2600 00
రాగి (తుక్కు)	220.00
సీసం	72-00
తుత్తునాగం	100-00
తగరం	169-00
158 డి ఇటలీ	18-69
120 డి "	18 94
150 డి జపాను	20-87
120 డి జపాన్	20 89

లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

(పశ్చిమ జోన్)

శ్రీ ఎల్ జి ఇ ఫెర్నాన్ డెస్ వితంపై ఇండియన్ లైఫ్ అస్యూరెన్స్ కంపెనీ వారిచే ఇవ్వబడిన [illegible]నెంబరు భీమాపాలసీ పోయిన[illegible], మరొక డూప్లికేట్ పాలసీ ఈ రోజు నుంచి ఒక వారంలోగా [illegible]పత్రం లేదీ మాకు రాని పక్షంలో, [illegible] చేయబడుతుందని ఇందు[illegible]ముగా తెలియ జేయడమైనది.

డి...ఎమ్. పరాబ్

అసిస్టెంట్ డివిజనల్ మేనేజర్

జామ్-బక్

పాదముల వాపు నొప్పిని శమనపర్చి నివారించును

[illegible]వాపులు, వ్రణములు, పగుళ్లు, కాలినపుండ్లు [illegible]మములు, జామ్-బక్ గొప్ప ఉపశమనం ఇస్తుంది త్వరలో మానును. జామ్-బక్ చర్మంలోకి పోయి, గుణమిచ్చే లక్షణము దీనిలో ఉంది గ్రాక్షిణ మానెలు రేవలిగ్యారంటీ చేయబడినది.

ఆరి తుండుల వ్యాపారు లందరివద్దను దొరుకును. పి.ఇ. పర్ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి.

సోల్ ఏజంట్లు : దాదా అండ్ కో సైనియప్పనాయక్ వీధి, మద్రాసు 3.

ఆహార మండలాలు రద్దుచేసే ఉద్దేశంలేదని శ్రీ భక్తవత్సలం

మద్రాసు, ఆగస్టు. 18

ఆహార మండలాలను రద్దుచేసే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని మద్రాసు ఆహార మంత్రి శ్రీ యం. భక్తవత్సలం శాసన సభలో ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

ఈ విధమైన మండలాలు లేకపోతే ఆంధ్రదేశపు ధాన్యం దక్షిణ రాష్ట్రాలకు లేకుండా ఇతర ప్రాంతాలకు ఎగుమతి అవుతాయని ఆయన ఒక కమ్యూనిస్టు సభ్యునికి సమాధానమిస్తూ అన్నారు.

అంగోలాలో పోర్చుగీసుల హత్యాకాండ

రాజ్య సభలో ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ ఆగస్టు 18

అంగోలాలో పోర్చుగీసుప్రభుత్వం సల్పిన హత్యాకాండ విషయమై సమితిలో పోర్చుగల్‌ను ఖండిస్తూ తీర్మానాన్ని ప్రతిపాదించి, పోర్చుగల్‌పై సమగ్ర విచారణ జరిపించాలని నేడు రాజ్య సభలో అనేక మంది సభ్యులు ప్రశ్నోత్తరాల సమయంలో ప్రభుత్వాన్ని కోరారు.

గత సమితి సమావేశంలో ఒక విచారణ సంఘాన్ని నియమించారనీ ఆ సంఘం నివేదిక యీ సమావేశంలో దర్శనం రావచ్చునని విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ సమాధానమిచ్చారు

దక్షిణ ఆఫ్రికా పరిస్థితిపై ఒక విచారణ సంఘాన్ని నియమిస్తే దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఆ సంఘ సభ్యులను అరెస్టు చేస్తామని బెదరించిందనీ అందువల్ల ఇలాంటి సంఘాలవల్ల ప్రయోజనముండదనీ శ్రీ నెహ్రూ అన్నారు

సమితి ఇంకా యోచనదశలో ఉన్నదని ఇప్పుడిప్పుడే కొన్ని సంప్రదాయాలను నెలకొల్పుతున్నదనీ అంటూ సమితి భద్రతాసమితి ద్వారా అంకలు మాత్రమే విధింపగలదన్నారు

పోర్చుగల్‌ను సమితినుండి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని శ్రీ భూపేష్‌గుప్త అనగా సభ్యుల తొలగింపుకు సమితి ప్రణాళికలో అవకాశమేమీ లేదని శ్రీమతి మీనన్ సమాధానమిచ్చారు.

కెన్నెడీకి సెనెట్‌లో విజయం

వాషింగన్ ఆగస్టు 18

ఆఫ్రికియా లాటిన్ అమెరికాలకు సహాయం చేసేందుకు 8800 మిలియన్ల డాలర్ రుణాన్నికోరుతూ అధ్యక్షుడు కెన్నెడీ చేసిన ప్రతిపాదనకు సెనేట్‌లో ప్రతిపాదించబడిన సవరణ 51-45 ఓట్లతో వోడిపోయింది కెన్నెడీకి విజయం లభించింది.

ప్రతినిధుల సభ కెన్నెడీ ప్రతిపాదనను తోసివేసింది.

పాకిస్తాన్‌చే భారత సరిహద్దుల అతిక్రమణ

లోక్‌సభలో ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 18

పాకిస్తాన్, భారతీయ ఆకాశ సరిహద్దులను అతిక్రమించటం కొనసాగి, వాటివల్ల దేశరక్షణకు నిజంగా భంగం వాటిల్లితే, ఏరకపు చర్య తీసుకోవాలనే ఉంటుందనే విషయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తుందని రక్షణమంత్రి శ్రీ వి. కె. మీనన్ నేడు లోక్‌సభలో అన్నారు.

భారత భూభాగాన్ని విదేశ విమానాలు అతిక్రమించినంత మాత్రాన వాటిని పడగొట్టడం అనేది ప్రభుత్వ విధానం కాదనీ అవి పొరబాటున కూడా రావడం సంభవమేనని అన్నారు శ్రీ మీనన్

పాకిస్తాన్ భారత భూ భాగాలను అతిక్రమిస్తే భారత ప్రభుత్వం మెదలకుండా వూరుకోనలసిందేనా అని శ్రీ యస్ జి రంగా డాక్టర్ రామ్ మనోహర్‌సింగ్ ప్రశ్నించారు

1961లో ఆగస్టు 1 వరకు ఆ ఏడు నెలలలోను పాకిస్తాన్ విమానాలు 14 సార్లు భారత భూ భాగాలను అతిక్రమించాయని 1960 లో ఇలాంటివి 16 సార్లు జరిగాయని శ్రీ యస్. యి జెనా ప్రశ్నకు సమాధానమిస్తూ దీనికి సంబంధించిన వివరాలుకూడా చెప్పాను శ్రీ మీనన్

భారత భూభాగంలోకి 8కి మైళ్లు చొచ్చుకొని రావటం జరిగిందనీ మరికొన్ని సార్లు 15 మైళ్ళ వరకు చొచ్చుకొని రావడం జరిగిందనీ ఇలాంటి సందర్భాలలో కూడా యీ విమానాలను పడగొటటం సాధ్యం కాదా అని డాక్టర్ రామ్‌మనోహర్‌సింగ్ ప్రశ్నించారు

ఇలాంటి సందర్భాలలో విమానాలను పడగొడితే అదియుద్ధం-రక్షణ యుద్ధంగా మారిపోతుందనీ, కేవలం పెద దూరం కాదనీ శ్రీ మీనన్ సమాధానమిచ్చారు.

భారత ప్రభుత్వం ఏమీ చేయలేదని అనటం సబబుకాదనీ, ఇలాంటివి మళ్లీ మళ్లీ జరగకుండా జాగ్రత్తవహించామని పాకిస్తానుకు చెప్పామని శ్రీ మీనన్ అన్నారు.

టాంగనీకాలో భారతీయులు

రాజ సభలో ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ ఆగస్టు 18

ఆఫ్రికన్ దేశాలలో ఆఫ్రికన్లకు వ్యతిరేకంగా భారతీయులకు ప్రత్యేక రక్షణలు కల్పించాలని ఆఫ్రికన్ దేశాలను కోరటంకాని లేక ఇందుకు అవకాశాలు తెలియ చేయటం కాని ప్రభుత్వవిధానంకాదని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో అన్నారు

టాంగన్యికాలోభారతీయులకు జన్మించిన ఉద్యోగుల దుస్థితిపై శ్రీ యస్ యం లింగం ప్రశ్నించారు

ఆఫ్రికన్ దేశాలలోని ఉద్యోగుల వన్నిటిని ఆఫ్రికన్లకే ఇవ్వాలంటే దీనివల్ల భారతీయులకు కొన్ని ఇబ్బందులు కలిగినా భారతప్రభుత్వం ఇలాంటి విధానాన్ని వర్తిస్తుందన్నారు అయితే ఇది క్రమపద్ధతిలో జరగాలన్నారు టాంగన్యికాలోని ఆఫ్రికన్ వాయకుడికి భారతదేశంపట్ల విశేషగౌరవం ఉన్నదనీ అతనిపట్ల భారత ప్రభుత్వానికి కూడా గౌరవం ఉన్నదనీ అన్నారు శ్రీ నెహ్రూ.

భారతీయ ఉద్యోగులకు కలిగిన ఇబ్బందులను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అంతకుపూర్వం శ్రీమతి లక్ష్మీమీనన్ సమాధానమిచ్చింది

శ్రీలంక ప్రతినిధుల సభ

మార్క్సిసు సభ్యులపై చర్య

కొలంబో ఆగస్టు 18

శ్రీ లంక ప్రతినిధుల సభనుండి మార్క్సిసు గుణవర్ధనీంపోదరులనుగత రాత్రిబయటికి పంపించివేశారు వీరు అసభ్యంగా ప్రవర్తించారనేజరోపణపై వీరినిబయటికి పంపడంజరిగింది శ్రీ రాబర్ గుణవర్దన్‌ను ఒక వేలపాటు సస్పెండ్ చేశారు.

కుర్చీ చేతిలోపట్టుకొని రాబర్ట్ గుణవర్ధన్ ఒక ప్రభుత్వ సభ్యునితో వాద ప్రతివాదనలలోకి దిగాడు

ఇతని సోదరుడు మాజీమంత్రి అయిన శ్రీ ఫిలిప్ గుణవర్ధని సభాపతితో వాగ్వివాదంలోకి దిగగా అయనను ఒక వారం రోజులపాటు సభనుండి బహిష్కరించారు.

ఈ సమయంలో సభ బడ్జెట్‌పై చర్చ సాగిస్తోంది.

శ్రీ లంక బ్యాంకు జాతీయ కరణపై కూడా చర్చ జరుగుతోంది మితవాద అతివాద పక్షాలవారంతా విదేశ బ్యాంకులపట ప్రభుత్వం చూపుతున్న పక్షపాత వైఖరిని విమర్శించారు

ఆర్థిక మంత్రి శ్రీ ఫెలిక్స్ బియస్ బండార్ నాయకే చర్చకు సమాధానమిచ్చారు.

ఇవాళ ఉదయంతో సాధారణ చర్చ ముగిసింది.

పశ్చిమజర్మనీ సరిహద్దులో బ్రిటిష్ దళం నిలిపివేత

ప్రశ్నించిన పిమ్మట విడుదల

బెర్లిన్, ఆగస్టు 18

సాయుధులైన తూర్పుజర్మను నిన్న ఒక బ్రిటిష్ సైనిక దళాన్ని పశ్చిమజర్మనీ సరిహద్దు ప్రాంతంలో 3 గంటలసేపు నిర్బంధించి ఉంచారు. తూర్పు బెర్లిన్‌లోకి రాకపోకలను బంధు చేయడానికి ఆదివారం తూర్పుజర్మనీ చర్యలు తీసుకొన్న తరువాత ఇలాంటి సంఘటన జరగటం ఇదే మొదలు.

ఈ సంఘటన పరిహదు సున్నంగా నిరాయుధులని ప్రాంతంలో జరిగిందని బ్రిటిష్ సైనికాధికారులు ప్రకటించారు. "గస్తీ తిరుగుతున్న సైనిక పోలీసులను తూర్పుజర్మనీ అధికారులు కొనిపోయి. వారిని ప్రశ్నించి, అపాయమేమి కలిగించకుండా 3 గంటల తరువాత విడుదల చేశారు. ఇలాంటి సంఘటనలు ఇదివరలో చాలాసార్లు జరిగాయి" అని ఆ ప్రకటనలో అన్నారు.

బ్రిటిష్ విభాగం ఉత్తరవుదిక్కున యీ గస్తీ సైన్యాలు తనిఖీ చేస్తున్నాయని అభిజ్ఞ వర్గాలలో అన్నారు. వీరిని అరెస్టు చేసిన తరువాత, వారు రష్యన్ అధికారి రావాలని అడిగారు కాని ఎవరూ రాలేదు వీరిని ప్రశ్నించిన పిమ్మట విడుదల చేశారు.

పశ్చిమ బెర్లిన్‌లో సోవియట్ యుద్ధస్మారక చిహ్నంచుట్టూతా బ్రిటిష్ సైన్యాలు నిన్న తీగకంచెలు వేశారు. ఇది కమ్యూనిస్టు వ్యతిరేక ప్రదర్శనలు జరిగిన ప్రాంతం.

రష్యన్ అధికారులు వచ్చి యీకంచెలు వేయటానికి కారణమేమిటని ప్రశ్నించారు. బ్రాండెన్‌బర్గేటువద ఉన్న బ్రిటిష్ సైనిక పోలీసులు వీరికి సమాధానమిస్తూ, బ్రిటిష్ సేనాధిపతి జనరల్ సర్ రోహన్ డిలకోంబి ఉత్తరువులపై యీ పని చేశామన్నారు.

సోవియట్ సైనిక అధికార్లతో సంప్రదించకుండా యీ పని చేసి ఉండవలసింది కాదని రష్యన్ అధికార్లు అన్నారు.

బ్రిటిష్ రాయబారి సర్ క్రిస్టోఫర్ స్టీల్ నిన్న పశ్చిమ బెర్లిన్ మేయరైన విల్లీ బ్రాంట్‌తో 40 నిమిషాలు చర్చించి బెర్లిన్‌పై బ్రిటిష్ నోట్ ప్రతినొక దానిని అందచేశారు.

తరువాత ఆయన ఎలాంటి చిక్కులు లేకుండా తూర్పు బెర్లిన్‌లోకి వెళ్ళిపోయారు.

"తూర్పు బెర్లిన్‌లో ఏం జరిగినా పశ్చిమబెర్లిన్‌లో మేము మాత్రం వనించకుండా ఉన్నాము" అని సర్ క్రిస్టోఫర్ విలేకరులతో అన్నారు.

తక్షిమ బెర్లిన్ వాసులు అతి ప్రశాంతంగా ఉన్నారని ఆయన అన్నారు తూర్పు బెర్లిన్ ప్రజలకు మానవహార పానుభూతులున్నాయని తెలియ చేయటమే తాముచేయ కలిగిందల్లా అని అన్నారు.

సోమవారంనాడే రష్యాకు పంపదలచిన పశ్చిమ రాజ్యాల అక్షేపణ పత్రం సిద్ధంగా ఉండగా, మిత్ర రాజ్యాలలో ఒకరు దానిని విలిపివేశారన్న వదంతిని ఆయన ఖండించారు.

కాంగోలో భారత సైన్యాలు

తగ్గించే విషయమై పరిశీలనలో ఉన్నట్లు రాజ్యసభలో నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 18

కాంగోలో పరిస్థితులు మెరుగయినవి కాబట్టి, అక్కడి భారతీయ సైన్యాల సంఖ్యను తగ్గించే విషయమై ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడు రాజ్యసభలో ప్రధాని నెహ్రూ అన్నారు.

అంతకుపూర్వం శ్రీ యం. యస్ గురుపాదస్వామి ప్రశ్నకు విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీ మీనన్ సమాధానమిస్తూ, కాంగోకు భారతీయ దళాలను ఇంకా అధికంగా పంపించాలని సమితి కార్యదర్శి చేసిన విజ్ఞప్తిని గురించి ఇంతవరకు ఏ నిర్ణయం జరగలేదని అన్నారు.

కాంగోలో నూతన ప్రభుత్వం ఏర్పడి అక్కడి పరిస్థితులు మారిపోయిన దృష్ట్యా, అదనంగా ఇంకా సైన్యాలను పంపించటం అవసరమా అనే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆమె అన్నారు.

ప్రధాని నెహ్రూ మాట్లాడుతూ, అదనపు సైన్యాల కోసం ఒక వేళ కితమే తమను కోరారనీ, నాటి నుంచీ కాంగో పరిస్థితి మెరుగైందనీ మళ్ళీ తమను సైన్యాలు పంపమని కోరలేదని అన్నారు. ఇప్పుడున్న ప్రశ్నల్లా ప్రస్తుతం కాంగోలో ఉన్న భారతీయ సైన్యాలను అలాగే ఉంచటమా లేక కొంత సైన్యాన్ని వెనక్కు పిలిపించేయడమా అనేదే నని నెహ్రూ అన్నారు.

తారాసింగ్ ఆరోగ్యం

అమృతసర్, ఆగస్టు 18

నిరాహారదీక్ష పూనిన అకాలీదళ నాయకుడు మాస్టర్ తారాసింగ్ ఈ రోజు ఉల్లాసంగా ఉన్నారు. వారి ఆరోగ్యం కూడా బాగానే ఉన్నదని డాక్టర్లు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

Printed by K. R. Pattabhiram B.A. at the "Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad and published by K. R. Nandagopal L M E E for the Proprietors. Editor: P. Nageshwara Rao.

యుద్ధంలో ప్రజలదే ప్రధాన పాత్ర

మానవ శక్తి బలంపై చైనాలో విరుదభావాలు

న్యూయార్క్ ఆగస్టు 18

"వర్గ విభేదాల ప్రతిరూపమే యుద్ధం"

ఆయుధ సామగ్రికంటె మానవ సంపదే యుద్ధంలో ముఖ్యమనే మావో సేటుంగ్ సిద్ధాంతాన్ని మరొకసారి చైనా కమ్యూనిస్టు పార్టీ పునరుద్ఘాటించింది

గతసంవత్సరం పెంపుదలకు అణుశక్తిపాటుపడుతున్న రష్యాకూ అధిక జనాభా కలిగిన చైనాకూ వచ్చిన విభేదాలలో ఈ సిద్ధాంతాన్ని చైనా ప్రతిపాదించింది

నేడు బెర్లిన్ సమస్యపై రష్యా యుద్ధానికి తయారవుతూ అతి ప్రమాదకర విధానాన్ని అనుసరిస్తున్నది అయినా యీ తరుణంలో చైనా తన పోర్వ దృక్పథాన్ని కొనసాగిస్తున్నదని తెలుస్తున్నది

మావో సేటుంగ్ "జనమిస్ జిపావో" విధానం చైనా కమ్యూనిస్టు పార్టీలో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించినట్లు పరిశీలకులు భావిస్తున్నారట

సైనిక శిక్షణలో రాజకీయ విదాంతంకంటె సైనిక వ్యవస్థకు ప్రాముఖ్యాన్ని ఇవ్వాలనే వారిని అణచటానికి చైనా ప్రభుత్వంలో ఒక వరం తీవ్రంగా వర్యలు గైకొంటున్నది సైనికులను పారిశ్రామికులుగానూ వ్యవసాయకులుగానూ వినియోగించుకోవటాన్ని కూడా ఈ వరం వ్యతిరేకిస్తున్నట్లు న్యూయార్క్ టైమ్స్ ప్రకటనలవల్ల తెలుస్తున్నది

ఆయుధాలకంటె మానవ శక్తి అధికమనే భావాన్ని ఒక వరం వ్యతిరేకిస్తున్నది రష్యా ఆధునిక యుద్ధ పరికరాలు రాకెట్లపైకి యీ వర్గం తన దృష్టి మరల్చినట్లు కూడా హాంకాంగ్ పరిశీలకులు భావిస్తున్నారు

కటక్ ఆగస్టు 17

రెండువరాలకు వెంటనే వారి మధ్య నిన్న భువనేశ్వర్ సమీపంలోని అరగర్‌లో జరిగిన సంఘర్షణలో నలుగురు పోలీసులతో సహా అనేకమంది గాయపడారు.

"పదండి ముందుకు" చిత్రం నిర్మాణానికి ప్రారంభోత్సవం

సాహసోపేతమైన ఇతివృత్తాన్ని చేపట్టినందుకు శ్రీ జగయ్యకు రాష్ట్ర మంత్రుల ప్రశంసలు

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 18

"జాగృతి చిత్ర" సంస్థకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఈ రోజు సాయంకాలం శ్రీ సారథి స్టూడియోలో ప్రారంభోత్సవం జరిపారు

ఈ సంస్థవారి తొలిచిత్రం "పదండి ముందుకు" చిత్రం షూటింగ్‌కు రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు కార్మికశాఖ మంత్రి శ్రీ నారాయణరావు తోలిషాట్‌లో అభినేత్రి జమున ఒక భవనంలో మెట్లపై నిల్చున్న దృశ్యాన్ని చిత్రీకరించారు

ఈ సందర్భంలో మాటాడుతూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య స్వాతంత్ర్యోద్యమంలో స్వయంగా పాల్గొన్నవారికి ఆ నాటి సంఘటనలను వెనుకకు వేసుకోటానికి ఆ మహోద్యమంలో పాల్గొనటానికి అవకాశంలేని యువతరం వారికి ఆనాటి సంఘటనలను కన్నులకు కట్టినట్టు చూపించటానికి ఈ చిత్రం తోడ్పడగలదని ఆశాభావాన్ని వ్యక్తపరచారు. ఇటువంటి చిత్రాలను నిర్మించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని అంటూ ముఖ్యమంత్రి శ్రీ కె జగయ్య ఈ సాహసోపేతమైన పనికి పూనుకొన్నందుకు ఆయనను అభినందించి, ఈ చిత్రంద్వారా ఆయన యావద్భారత ఖ్యాతి వార్జించగలరన్న విశ్వాసాన్ని ప్రకటించారు

ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి కూడా శ్రీ జగయ్య కృషి విజయవంతం కాగలదని ఆశాభావాన్ని ప్రకటించారు శ్రీ అల్లూరి మాటాడుతూ శ్రీ జగ్గయ్య సాహసోపేతమైన కార్యానికి పూనుకున్నారని ఏదో పౌరాణిక కథను చిత్రించినట్లుగాకాక దీనిని చాలా బాధ్యతతో వాస్తవికతకు దగ్గరగా చిత్రించవలసి ఉంటుందని, ఆనాటి సంఘటనలను స్వయంగా చూచిన అనేక మంది ఇంకా ఉన్నారని వారంతా చూచి ప్రశంసించే విధంగా చిత్రం నిర్మించాలని అన్నారు.

అంతకుముందు శ్రీ జగ్గయ్య మాట్లాడుతూ ఈ చిత్రం రాజకీయ ప్రచారానికి ఉద్దేశించినది కాదని కేవలం చారిత్రకమైనది కూడా కాదని కొంతవరకు చారిత్రకమైనదే దానికి తోడు సాంఘిక ప్రయోజనం కూడా కలిగిందని అన్నారు

జాగృతి చిత్ర సంస్థ శ్రీ జగ్గయ్య తలపెట్టిన ఈ ప్రయత్నం విజయవంతం కావాలని కోరుతూ ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి కేంద్ర మంత్రులు చిత్రపరిక్రమకు చెందిన పలువురు ప్రముఖులు, ఇతరులు పెక్కు సందేశాలు పంపారు.

శ్రీ మహదేవ్‌సింగ్ కాన్పూర్ ప్రయాణం

హైదరాబాద్ ఆగస్టు 18

ఆగస్టు 22వ తేదీ నాడు జరిగే హిందీమజూర్ సభ ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర శాఖ సమ్మేళనాన్ని ప్రారంభించటానికిగాను హిందీ మజ్దూర్ సభ అధ్యక్షుడు శ్రీ బి ఏస్ మహదేవ్‌సింగ్ రేపు ఇక్కడి మంత్రి కాన్పూర్ బయల్దేరి వెళుతున్నారు

మహబూబ్‌కి మెహిందీలో పికెటింగ్

నాట్య గత్తెలను వెళ్లగొట్టడానికి ఉద్యమం

హైదరాబాద్ ఆగస్టు 18

మహబూబ్‌కి మెహిందీలో ఉన్న అటగత్తె పాటగత్తెలను ఖాళీచేయించటానికిగాను ఆగస్టు 15 వ తేదీ నుండి అఖిల వర సంఘం పికెటింగ్ ప్రారంభించినది

గతంలో మహబూబ్‌కిమెహిందీ పడుపు కత్తెలకు, నర్తకి, గాయనులకు నిలయంగా ఉండి విలాస పురుషులకు ప్రత్యేకాకరణగా ఉండేది. మహబూబ్‌కిమెహిందీ ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరం మధ్యలో రాష్ట్రీ ప్రధాన వ్యాయ స్థానం వెనుకనే పిటికళాశాల, మూడు ఉన్నత పాఠశాలలు, మూడు దేవాలయాలు, వాలుగు మసీదులతో ఆవరించబడి ఉన్నది ప్రఖ్యాత ముస్లిం మత బోధకుడు పేరట ఈ వాడకు మహబూబ్‌కిమెహిందీ అనే పేరు వచ్చినది. అయితే క్రమంగా ఇది పాట గత్తెలు, నాట్య గత్తెలు ఇక్కడ నివాసమేర్పరచుకొన్నారు. క్రమంగా శారీరక వాంఛలు తీర్చే వ్యాపారం కూడా వృద్ధి చెందినది వ్యభిచార నిరోధక చట్టం అమలులోకి రావటంతో కరిరాల సంతను ఎత్తివేశారు. కాని లైసెన్సులున్న నాట్య గత్తెలు, గాయనులు ఈనాటికి రసికులను రంజింపజేస్తూ ఉన్నారు. మూడు రోజులుగా జరుగుతున్న పికెటింగ్ ఇంతవరకు ప్రశాంతంగానే ఉన్నది. ఎందుకంటే ఈవాడకు వచ్చే వారు పికెటింగ్ చేసేవారి ఎదుట వచ్చి బాహాటంగా అగృహాలలో ప్రవేశించటానికి సాహసించటం లేదు.

కాంగో నూతన ప్రభుత్వానికి విషమ పరిస్థితి

గిజెంగాతో సంప్రదింపులకు అదౌలా స్టాన్లివిల్లీ ప్రయాణం

లియోపాల్డ్‌విల్లీ, ఆగస్టు 18

కాంగో నూతన ప్రధాని శ్రీ సిరిల్లి అదౌలాకు క్లిష్టపరిస్థితులు ఎదురైనాయి.

స్టాన్లివిల్లీ వెళ్ళి అంటోయిన్ గిజెంగాను కలుసుకోవడానికి పిలవైనాడు ఉప ప్రధానిగా కాంగో కేంద్రప్రభుత్వంలో చేరటానికి గిజెంగా నిరాకరించాడు. అతను కోరే కోర్కెలు నెరవేరితేనే కాని సహకరించడానికి గిజెంగా సిద్ధంగా లేడు

రక్షిఅమంత్రి పదవి తనకు కావాలని గిజెంగా కోరుతున్నాడు

స్టాన్లివిల్లీలో ప్రతినిధులుగల 5 కమ్యూనిస్టు రాష్ట్రాలను గుర్తించాలని కూడా ఆయన కోరుతున్నాడు గిజెంగా ప్రభుత్వాన్ని వీరంతా సమర్థించినవారు.

వీరంతా తమ ప్రభుత్వాలను గుర్తించేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని గిజెంగాను కోరుతున్నారు.

గిజెంగా లియోపాల్డ్‌విల్లీకి రాకపోవటం వల్ల, అదౌలా స్టాన్లివిల్లీ వెళ్లి గిజెంగాను కలుసుకొని అతడు ప్రయత్నం చేయదలచాడు.

పరిస్థితి అంత ఉత్సాహకరంగా కన్పించటంలేదు కమ్యూనిస్టుదేశాలు గిజెంగాకు ఆయుధాల సరఫరాను అధికం చేసినట్లు తోస్తుంది.

స్టాన్లివిల్లీ ప్రభుత్వానికి కమ్యూనిస్టు దేశాల నుంచి వచ్చిన ఆయుధాల సరఫరా విషయమై పరిశీలించేందుకు ఒక అంతర్జాతీయ విచారణ సంఘాన్ని నియమించాలని కటాంగా అధ్యక్షుడు షోంబే ఒక విజ్ఞప్తిచేశాడు ఈ ఆయుధాలను గిజెంగా కటాంగాపై ప్రయోగిస్తాడనే ఆందోళనను కూడా ఆయన కనబరచాడు.

ఓరియంటల్ రాష్ట్రీ రేడియోలో అదౌలా ప్రభుత్వంపై విరివిగా దుష్ప్రచారం జరుగుతున్నది.

'రేసా రేడియో'

రూ. 125/-

5. వాల్వులు, 3. బ్యాండ్సు, ఎ. సి. మోడల్

అందమైన వడెన్ కాబినెట్

(ఒక సంవత్సరము గ్యారంటీ)

: ఆంధ్రప్రదేశ్ సోల్ డిస్ట్రిబ్యూటర్సు :

ఎస్. ఎస్. రేడియో ఎలక్ట్రికల్సు

చిక్కడపల్లి, హైదరాబాద్, ఫోన్ నెం. 83414

ఆదివారములందు కూడ షోరూమ్ తెరచి యుండును.

విజయవంతమైన 4వ సంయుక్త వారం!

ఏ. వి. ఎమ్. వారి

* ఛాయ *

అశోకరేఖ, సునీల్‌దత్, నిరూపరాయ్, నజీర్‌హుస్సేన్, మోహన్‌ఛోటి

ప్రభాత్ ★ ప్యారడైజ్

హైదరాబాద్ సికింద్రాబాద్

ప్రతి రోజు 3 ఆటలు : 2-45, 6-15, 9-30.

ఉన్నత తరగతులకు ఎడ్వాన్స్ బుకింగ్ గలదు.

ఫ్రీపాసులు చెల్లనేరవు.

జిల్లా వారి ఏజంట్లు కావలెను

1. హెచ్.టి.పి. డీసెల్ ఇంజనులు
2. ప్రగతి ఫ్యాక్టనల్ హెచ్. పి. మోటార్.
3. ప్రగతి గ్రైండర్లు.
4. ప్రగతి పోలిషర్స్.
5. ఏక్సాన్ ఫాన్స్.
6. ఇన్ సెక్టిసైడ్స్.
7. స్ప్రేట్యాంకులు.
8. స్ప్రేపంపులు.
9. స్ప్రేగన్స్.